SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త నీరియుల్సుతో, క్రొంగ్రొత్త రీతులతో
తాజా పరి వార్తలతో వెలువడుతున్నది
ప్రతి వారు తప్పక చదువుచున్నారు

ఆంధ్రపత్రిక

ఆంధ్ర పత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 13—50
నెల చందా 4—50
మనీఆర్డర్, ఆంధ్ర పత్రిక.

FOUNDER DESODHARAKA K. NAGESWARARAO

ఉదయం *** విజయవాడ, బుధవారం 11-2-1970 Regd H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటం 56 సంచిక 306 6 పుటలు 12 పైసలు

303440

బ్యాంకుల జాతీయీకరణ చట్టం: సుప్రీం కోర్టు కొట్టివేత

బ్యాంక్‌లపై ప్రభుత్వ చర్య పక్షపాతంతో కూడినది గన్యాయమూర్తుల మెజారిటీ తీర్పు

పరిహార పథకం రాజ్యాంగ విరుద్ధం: గవర్నమెంటుకు బ్యాంక్‌ల జాతీయీకరణ చేసే అధికారం ఉన్నదని కోర్టు ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:

దేశంలోని 14 వాణిజ్య బ్యాంకులను జాతీయంచేస్తూ తీసుకొనివచ్చిన శాసనం యావత్తూ చెల్లనేరదని సుప్రీంకోర్టు నేడు మెజారిటీ తీర్పు ఇచ్చింది. 11 మంది న్యాయమూర్తులలో 10 మంది రాజ్యాంగ ధర్మాసనం బ్యాంకుల జాతీయకరణ చట్టాన్ని 10-1 మెజారిటితో కొట్టివేసింది.

బ్యాంకుల జాతీయీకరణ చట్టం అనేది దేశంలోని ఇతర భారతీయ, విదేశీ బ్యాంకుల బ్యాంకింగ్ వ్యాపారాన్ని కొనసాగించుకొనిస్తూ, 14 బ్యాంకులపట్ల మాత్రం శత్రుభావంతో వివక్షనుచూపించేదిగా వున్నదని కోర్టువారు పేర్కొన్నారు.

అయితే బ్యాంకుల జాతీయానికి శాసనం చేయడంతో పార్లమెంటుకు గల అధికారాన్ని కోర్టువారు ప్రశ్నించలేదు దీనివల్ల పార్లమెంటు మరో కొత్తచట్టాన్ని చేయడానికి అవకాశం వుంటుంది.

కోర్టు వారి తీర్పును న్యాయమూర్తి శ్రీ జె. సి. షా చదివారు. సప్తపరిహారాన్ని చెల్లించే విషయంలో రాజ్యాంగ రీత్యా గల పరిధిని చట్టం ఉల్లంఘించినదని, చట్టం క్రింద ఇవ్వవలసివున్న మొత్తాలు సమంజసమైన సప్తపరిహారం క్రిందకురావని కోర్టువారు పేర్కొన్నారు.

న్యాయమూర్తి ఎ.ఎన్. రాయ్ ఒక్కరే శూన్యమతో అనుమతి తీర్పు ఇచ్చారు. బ్యాంకుల జాతీయకరణ ఆర్డినెన్స్, చట్టం రాజ్యాంగరీత్యా చెల్లనేరదని పేర్కొంటూ వచ్చిన మూడు దరఖాస్తులను ఆయన తన తీర్పులో కొట్టివేశారు.

న్యాయమూర్తి రాయ్ అనుమతి తీర్పు 101 పుటలు వున్నది.

న్యాయమూర్తి షా మెజారిటీ తీర్పును చదవడానికి గంటసేపటి ముందే ప్రధాన న్యాయమూర్తి కోర్టుగది జనంతో కిటకిటలాడిపోయింది. అతిముఖ్యమైన సమస్యపై వ్యాయస్థానంవారి తీర్పుకోసం కోర్టు వరండాలో అసంఖ్యాకమైన జనవందోహం ఎదురుచూస్తూ వున్నది.

బ్యాంకుల జాతీయకరణ చట్టం క్రింద వాటాదారులకు సప్తపరిహారంగా ఏమి నిర్ణయించారో అలా యివ్వదలచినదాని ప్రమాణ విలువ, బాండ్ల జారీమూలంగా తగినంతగా తగ్గిపోగలదని తీర్పులో వివరించారు. సప్తపరిహారం పథకంలో అన్నులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను చేర్చడం జరగలేదని, కాగా అవసరమైన మార్పులను పొందుపరిచారని తీర్పులో నొక్కిపారు.

చట్టాన్ని ఇప్పుడు కొట్టివేసినందువల్ల ఆర్డినెన్స్ సక్రమమైన రీతిలో వెళ్లేవిధంగా జారీఅయిందా లేదా అన్న సమస్య గురించి పరిశీలన జరపడం పట్ల విద్యావివేచకులు కాగల ధన్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.

జాతీయం చేయబడిన బ్యాంకుల విషయంలో పార్లమెంటు శాసనం చేసే పిలలేదన్న వాదుల వాదాన్ని కోర్టువారు తిరస్కరించారు.

బ్యాంకింగేతర వ్యాపారం కోసం ఈ బ్యాంకులకు ఇతర ఆస్తులు వున్నట్లుగా దాఖలు లేనందువల్ల, దరఖాస్తుదారులు వాదించినవిధంగా రాష్ట్ర శాసనసభల శాసనపరిధిలోకి అవి రావీలులేదని కోర్టువారు భావించారు.

బ్యాంకుల జాతీయకరణ చట్టం రాజ్యాంగ రీత్యా చెల్లనేరదంటూ వచ్చిన రెండు రిట్ దరఖాస్తులపై న్యాయమూర్తి షా మెజారిటీ తీర్పు ఇస్తూ బ్యాంకింగ్ కంపెనీల స్వాధీనం, సంస్థల బదలాయింపు చట్టం చెల్లనేరదని ప్రకటించారు.

ఈ చట్టంద్వారా లభ్యమైన అధికారాలను ఉపయోగించి తీసుకొన్నచర్యలను, తీసుకొన్నట్లు పరిగణించబడిన చర్యలను అనధికారయుతమైనవిగా తీర్పులో పేర్కొన్నారు.

జాతీయం చేయబడిన 14 బ్యాంకుల పట్ల విద్రోహపూరితమయిన వివక్ష చూపడం జరిగిందన్న కారణంతో కోర్టువారు ప్రధానంగా ఈ చట్టాన్ని కొట్టివేశారు. 14 బ్యాంకులను జాతీయంచేస్తూ, మిగిలిన భారతీయ బ్యాంకులను, విదేశ బ్యాంకులను కొత్తగా వెలక్ లుబడిన ప్రయివేట్ బ్యాంకులను యథేచ్ఛగా బ్యాంకింగ్ వ్యాపారాన్ని కొనసాగించడానికి వీలు కల్పించారని కోర్టువారు అభిప్రాయపడ్డారు.

సప్తపరిహారానికి సంబంధించిన రాజ్యాంగ యుక్తమైన హామీని చట్టం ఉల్లంఘించిన



సుప్రీంకోర్టు తీర్పు: ప్రభుత్వానికి చిక్కు

అన్ని విషయాలు సాకల్యంగా పరిశీలించి త్వరలో కొత్త ఆర్డినెన్స్ జారీకి అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:

బ్యాంకుల జాతీయీకరణ చట్టాన్ని కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు యివ్వడంవల్ల కేంద్రప్రభుత్వం తీవ్రమైన యిబ్బందిలో పడింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రాజధానిలో లేనందువల్ల, ఈ తీర్పుపై అభిప్రాయ యేమీ తెలియరావడంలేదు.

తీర్పును గురించిన వార్తలు వచ్చిన వెంటనే ఆర్థిక మంత్రిత్వ శాఖలో బ్యాంకింగ్ విభాగం అధికారులు సమూలోచనలు జరిపారు తీర్పు పూర్తిపాఠంకోసం వారు ఎదురుచూస్తున్నారు.

బ్యాంకుల జాతీయీకరణకు పార్లమెంటుకు గల హక్కును సుప్రీంకోర్టు బలపర్చినందువల్ల, కొత్తచట్టం చేసేలోపల పరిష్కార చర్య ఏకకాలంలో గంటకో నవలవివున్నది.

ఈ చర్య ఆర్డినెన్స్ రూపంలో వుండవచ్చునుగాని, కిట్టనేయబడిన చట్టం 14 బ్యాంకులపట్ల "శత్రుత్వంతో కూడి వివక్షతగా సుప్రీంకోర్టు పేర్కొని వున్నది. అంటే అన్ని వాణిజ్య బ్యాంకులకు వర్తించే సమగ్రమైన జాతీయీకరణ చట్టాన్ని ప్రభుత్వం చూడవలసి వుంటుంది.

బాండ్ల జారీ విషయంలో సుప్రీంకోర్టు వ్యాఖ్య పరిశీలించగా, పరిహారం విషయంలో ప్రభుత్వానికి యిబ్బందులు ఏర్పడ్డాయి. ఆర్డినెన్స్ జారీచేసినట్లయితే, ఈ యిబ్బందులను అందులో అధిగమించవలసి ఉంటుంది.

బ్యాంకుల జాతీయీకరణకు వ్యతిరేకంగా కేంద్రచట్టం రద్దు కావడంవల్ల వచ్చే వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించి, కొత్త ఆర్డినెన్స్ ఉత్తర్వులద్వారానికి, కేంద్రం చట్టం 1969 డిసెంబర్ 31వ తేదీని దాటి చేసిన డెక్రీలు ఉత్తర్వులు

మిగతా 5 వ పేజీలో

ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లు ప్రతిపాదనకు నిరసనగా అసెంబ్లీనుంచి ప్రతిపక్షాల వాకౌట్

విక్రిష్టమైన బిల్లు అని రామచంద్రా డ్డి వ్యాఖ్య: చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగంచేసిందని పలువురి విమర్శ

(ఆంధ్రపత్రిక విలేకరి) హైదరాబాద్, ఫిబ్రవరి 10

గత జనవరిలో జారీ చేసిన నేర నిరోధక (ప్రివెంటివ్ డిటెన్షన్) ఆర్డినెన్స్ స్థానే నేడు శాసనసభలో బిల్లు ప్రతిపాదనకు నిరసనగా శాసనసభలోని ప్రతిపక్ష సభ్యులంతా వాకౌట్ చేశారు

నేరనిరోధక బిల్లును ప్రతిపాదించడానికి హోంమంత్రి సభవారి అనుమతి కోరగానే, స్వతంత్రపార్టీ మినహా తక్కిన ప్రతిపక్ష సభ్యులంతా బిల్లు ప్రతిపాదనకు నిరసన తెలిపారు. వివరణ లేకుండా ప్రాథమికపరిశీలన అయిన వ్యక్తి స్వాతంత్ర్యాన్ని పరిమితం చేసే నికృష్టమైన బిల్లుగా వారు దీనిని అభివర్ణించారు.

అయితే శాసనసభలో బిల్లును ప్రతిపాదించడానికి ముందు దీనిని గురించి చర్చించడానికి రాజకీయ పార్టీల నాయకుల సమావేశాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయనందుకు నిరసనగా స్వతంత్రపార్టీ కూడా వాకౌట్‌లో పాల్గొంది.

ప్రతిపక్ష సభ్యుల వాకౌట్ అనంతరం బిల్లును ప్రతిపాదించడానికి సభవారు అనుమతించారు.

1950 నేర నిరోధక చట్టం 1950

(మిగతా 5 వ పేజీలో)

భార్గవా సంఘ నివేదిక అందలేదు

శాసనసభలో జె. వి. వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 10: తెలంగాణా మిగులు నిధుల పరిశీలనకై కేంద్రప్రభుత్వం నియమించినభార్గవా సంఘం నివేదిక ఇంకా రాష్ట్రప్రభుత్వానికి అందలేదని నేడు శాసనసభలో ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు స్వతంత్రపార్టీనాయకుడు శ్రీ జి. లచ్చన్న అడిగిన ప్రశ్నకు జవాబు యిస్తూ తెలిపారు.

తెలంగాణా మిగులు నిధులు మంగళవారం 28 నుంచి 29 కోట్లు మాత్రమే ఉన్నట్టు భార్గవా సంఘం నివేదించినదని పత్రికలలో పడిన వార్తలను కాంగ్రెస్‌పార్టీ నాయకుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో శాసనముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశామనీ, దానికి ఇంతవరకు సమాధానంరాలేదనీఆయనచెప్పారు. అయితే నిజానికి రాష్ట్రప్రభుత్వానికి యింతవరకు అందలేదని ఆర్థికశాఖ కార్యదర్శి నుంచి సమాధానం వచ్చిందని తెలిపారు.

కోర్టు తీర్పుపై విభిన్న వ్యాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 బ్యాంకుల జాతీయం పలితంగా త్వరితగతిలో జరుగుతున్న ఆర్థిక పురోగతి సుప్రీం కోర్టు తీర్పువలన కుంటుపడుతుందని బ్యాంకుల జాతీయంపై సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పుపై వ్యాఖ్యానిస్తూ ఆంధ్రప్రదేశ్ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి నేడు పేర్కొన్నారు. సుప్రీం కోర్టు తీర్పువలన తమకు ఆశాభంగం కలిగినట్లు అయిన పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు తమ తీర్పులో పేర్కొన్న వ్యాయపరంగాలేని లోపాలను వెంటనే సరిదిద్దకపోతే ఆశిన ప్రజానీకానికి నిరాశ కలుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కర్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ, సుప్రీం కోర్టు పేర్కొన్న లోపాలను వెంటనే సరిచేయటానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఇటువంటి లోపాలను సరిదిద్దటానికి పార్లమెంటుకు అధికారంగలదని శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు పేర్కొన్న లోపాలను వెంటనే సరిదిద్దలని కిత్తి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. వి. గురుమూర్తి ప్రకటించారు.

లచ్చన్న వ్యాఖ్యానం

ప్రజాప్రయోజన పథకాలను అమలుపరించి, నైతిక విలువలను పరిరక్షించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వెంటనే పదవికి రాజీనామా ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పుపై వ్యాఖ్యానిస్తూ, రాష్ట్ర స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ లచ్చన్న పేర్కొన్నారు.

అధికారంలో వున్న పార్టీ ఏ విధంగా అధికార దుర్వినియోగం జరుపుతున్నదో ఈ తీర్పు వలన స్పష్టంగా తెలుస్తున్నదని శ్రీ లచ్చన్న పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిస్థితిని చక్కబరచి సరియైనదని తాము అనుకుంటున్నట్లు ఆయన అన్నారు.

తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఒక ప్రకటన చేస్తూ, బడ్జెటు సమావేశాలలో కేంద్రం ఒక కొత్త బిల్లు ప్రతిపాదించాలని అన్నారు.

కరుణాసిధి వ్యాఖ్య

బ్యాంకుల జాతీయం అనేటు జరుపటానికై కేంద్రప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టాలని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సుప్రీంకోర్టు తీర్పుపై వ్యాఖ్యానిస్తూ, నేడు మద్రాసులో పేర్కొన్నారు. అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించాలని ఆయన ప్రకటించారు.

బ్యాంకుల జాతీయాన్ని డి. ఎం. కె. పూర్తిగా బలపరుస్తున్నదని ఆయనచెబుతూ సుప్రీంకోర్టు తీర్పు తీవ్రమైనదనీ, కిత్తి చట్టం చేయవచ్చునని శ్రీ కరుణానిధి అన్నారు.

సంబూదిపాద్ ప్రకటన

కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంబూదిపాద్ నేడు త్రివేంద్రంలో వ్యాఖ్యానిస్తూ, ఆస్తి హక్కుల విషయంలో రాజ్యాంగాన్ని సవరించటం ఎంత అవసరమో యీ తీర్పు వలన తెలుస్తున్నదని అన్నారు.

బ్యాంకుల జాతీయం గురించి చూస్తే తీసుకున్న చర్యలు సరైనవి అని ఆయన అన్నారు.

యు.పి. లో గుప్తా ప్రభుత్వం రాజీనామా

లక్నో, ఫిబ్రవరి 10:

యు. పి ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తా రాజీనామాను గవర్నరు శ్రీ గోపాలరెడ్డి నేడు ఆమోదించారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు గుప్త మంత్రివర్గం అధికారంలో వుండాలని గవర్నరు ముఖ్యమంత్రిని కోరారు.

రవాణా మంత్రి శ్రీ శాంతి ప్రసన్నశర్మ శాసనసభలో ఎస్. ఎస్.పి. వర్గంవారుకుడు శ్రీ అనంతరామ్ జైస్వాల్ జనసంఘ నాయకుడు శ్రీ మధూప్రసాద్ త్రిపాఠి కలిసి శ్రీ గుప్తా రాజీనామా లేఖను రాజభవన్‌కు తీసుకువెళ్లారు.

తమస్థానే ముఖ్యమంత్రిగా భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్‌ను నియమించాలని శ్రీ గుప్తా తన రాజీనామా లేఖలో కోరారని గవర్నరు పత్రికా విలేకరులకు చెప్పడించారు.

శాసన సభ బడ్జెటు సమావేశాలను ఈ నెల 23 వరకు వాయిదా వెయాలని కూడా శ్రీ గుప్తా గవర్నరును కోరారు.

రాష్ట్ర శాసనసభ బడ్జెటు సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కావలసి వున్నాయి.

లోకసభలో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా, శ్రీ శాసుధర్ మిశ్రా నేడు భారతీయ క్రాంతిదళ్ ఉపాధ్యక్షుడు శ్రీ కుంభరామ్ ఆర్యను కలుసుకొని చర్చలు జరిపారు. అంతకు పూర్వం శ్రీమతి సుచేతా కృపలానీ, మరి కొందరు యు. పి. మంత్రులు డాక్టర్ రామ్‌మనోహర్ సింగ్‌తో చర్చలు జరిపారు.

అంతకుముందు కిత్తి కాంగ్రెస్ నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా కూడా శ్రీ చరణ్ సింగ్‌ను కలుసుకున్నారు. శ్రీ చరణ్‌సింగ్‌ను కిత్తి కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు చేయడానికి శ్రీ మిశ్రా ప్రయత్నించారు.

గుప్త మంత్రివర్గాన్ని పతనం చేసి తరువాత తాము ప్రతిపక్షంలో వుండాలని శ్రీ [illegible] కోరుకుంటున్నట్లు [illegible] తెలుస్తున్నది.

కార్డైట్ ఫ్యాక్టరీ
అరువంకాడు
(నీలగిరీస్)
NO.G/CF/1700/69 70/MOB
రింగులు మరియు కీస్ (రిపేర్ వ్రాపెన్‌కు విడిభాగములు)లో పూర్తిగా నుండు కార్డ్ ఎంజిన్ క్లీన్ ఫిట్టర్ బ్రాంజ్ రిపేర్ వ్రాపెన్ - 11 నంబర్లు నమ్మకముగా చేయుటకై టెండర్లు కోరుబడుచున్నవి. పూర్తి వివరములు మరియు టెండరు ఫారములు ఉచితముగా దరఖాస్తు పై నవంబర్ 2—3—1970 నాడు పొందవచ్చును.
davp. 685(389)/69

ఖమ్మం మున్సిపాలిటీ
ప్రకటన
1970 -71 సంవత్సరమునకు ఖమ్మం మున్సిపాలిటీలో ఎరియాలోపల ఎత్తుఎత్తుకుమూడు, సైకిళ్లు, బండ్లు, ఎడ్లు తోలుటకు మున్సిపాలిటీ నందు, నమోదు చేయుటకున్నవి, మరియు రెండు డిపార్టుమెంటు బండ్లకు, కిక్కిళ్లకు, తోలుటకు ప్రతిబండికి ఒక మనిషితో నమోదు చేయుటకున్న లేదు. 30 -2 -70 సాయంత్రం 4 గంటలవరకు మీ పేరిన టెండర్లు మున్సిపల్ సెక్రటరీ వారికి స్వీకరింపబడును. ప్రతి టెండరు తోడ్పు రు. 50/- ధరావతు చెల్లించి తోడు జతపరచి సమర్పించవలెను. కాలము దాటిన తీసుకొనగాని లేక ధరావతు తోడ్పులేనిగాని టెండర్లు నిరాకరింపబడును. మిగిలిన వివరములు ఆఫీసు పని వేళలలో పొందవచ్చును.
(సం.) S.J. సుందర్రావు, బి.ఎ.
సెక్రటరీ.

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
టెండరు నోటీసు
No. E 25(5)/70 Contr.
తేది 15-3-1970 నుండి టెండరు యోగ్యత కాలము తిమ్మనపర్తి [గుంటకల్లు] కందుల మరియు దానికి చుట్టుప్రక్కల గల ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి స్టోరేజ్ గిడ్డంగుల వద్ద అవార్డు ధాన్యములు బండ్లకు లోడుచేయుటకు, బండ్లనుండి దింపుటకు మరియు రవాణా పనులు చేయుటకై కంట్రాక్టర్లను నియమించుటకుగాను దిరీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.
టెండరు ఫారములు (ఇతరులకు మార్చరాదని) పెట్టు ఒకటికి రు. 15/— [రూపాయలు పదిహేను మాత్రం] (తిరుగు బడని రశీదు) మనియార్డరు ద్వారా తేది 27—2—70 సా॥ 3 గంటల వరకు తెల్పుతూ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు వారి నుండి పొందవచ్చును. టెండర్లతో తప్పనిసరిగా రు. 3000/—చెల్లించవలెను. ఈ మొత్తమును రీజనల్ మేనేజరు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ పేరుపేరుతో పి ఇడ్యాల్ బ్యాంకుమాదగాని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో టెండరుతో జతపరచి పంపవలెను. ఎక్కువ మొత్తం పంపితే దాంట్లోనే టెండరు మరియు షరతులతోగూడిన టెండర్లు నిరాకరింపబడవచ్చును. ధరావతు పొందిన టెండరు రు. 9000 మాత్రానికి తెల్పించవలెను. ఈ ఇన్పుట్ ఒక్కటే గాని లేక టెండరు ఆమోదించిన ఒక కాంట్రాక్టుగా 50% తెల్పించి, మిగిలిన 50% సు రూపా కాంట్రాక్టుకు సంబంధించి ఆమోదింపబడిన ప్రతి బిల్లుమీద 5% కై డిపాజిట్‌గా తగ్గించుకోవచ్చును.
టెండర్లు యిందుకు సంబంధించిన డిపోకు వెళ్లి, తమయొక్క ఉపయోగార్థమే లోడింగ్ పైపాస్ అనలోడింగ్ స్థలములను తనిఖీ చేసికొనగోరడమైనది. టెండరు ఫారములు తేది 12—2—70 నుండి 26—2—70 వరకు రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, 10-2-2 పి. పి. గార్డెన్స్, హైదరాబాద్—4 వారి నుండి మరియు డిస్ట్రిక్టు మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, కర్నూలు వారి నుండియు పొందవచ్చును.
తేది 26—2—70 తరువాత టెండరు ఫారములకు దరఖాస్తులు అందుకొనబడవు. కాబట్టి టెండరర్లు తమ టెండరు ఫారములు మరియు షరతులు మరియు నిబంధనలను చక్కగా గ్రహింపగోరడమైనది.

మధ్య ప్రదేశ్ అసెంబ్లీ
10 మంది పి.వి.డి. సభ్యులు కొత్తకాంగ్రెస్‌లో చేరిరి
భోపాల్, ఫిబ్రవరి 10: మధ్యప్రదేశ్ అసెంబ్లీలో ప్రగతిశీల విధాయకులకు చెందిన 10 మంది సభ్యులను కొత్త కాంగ్రెసులో చేర్చుకున్నారు. దీనితో అసెంబ్లీలో కొత్త కాంగ్రెసు బలం 186కు పెరిగింది. మొత్తం అసెంబ్లీ సభ్యులు 296 మంది.
కాంగ్రెసులో చేరినవారు పై 10 మంది సభ్యుల దరఖాస్తులను ముఖ్యమంత్రి శ్రీ శుక్లా సిఫార్సు చేయగా దాని పై, వారి పార్టీలో పూర్తి హోదాగల సభ్యులుగా చేర్చుకొంటూ కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రాం నుంచి ముఖ్యమంత్రికి వెడు శేష వచ్చినట్టు తెలుస్తున్నది.

WANTED
పంచి ఉద్యోగవకాశములున్న రేడియో మెకానిక్కు, టెలిగ్రాఫ్ ఎక్విప్మెంట్, వైర్‌లెస్, టెలిఫోన్ ఆపరేటర్లు ఉద్యోగులు (పెండింగు. వివరములకు 50 పైసలు పంపుడు.
I. T. TECHNOLOGY (Recognised)
Post Box No. 6, Rajahmundry-2.

WANTED
అగ్రికల్చరల్ డిపార్టుమెంటులో ఫీల్డుమెన్ I గనను, మేస్త్రీలుగనను, హైస్కూలు పాసయిన డ్రాఫ్ట్‌మెన్‌గనను నెలకు 135రూ. నుండి 210రూ. వరకు జీతముపై పనిచేయుటకు ఆంధ్రాగవర్నమెంటువే జానపదులే జరుపబడు అగ్రికల్చర్ కోర్సులకుమెయిన్‌రోడ్డు అనకాపల్లి, కాకినాడ, దానవ్వపేట, గుడివీధి, విజయనగరం - 2, తిలకరోడ్ -అనంతపురం, మొ. ప్రాంతాలలో 4 నెలలు తెలుగులో శిక్షణ యివ్వబడును. 8వ తరగతినుండి పి. యు. సి. వరకు చదివిన విద్యార్థుల నుండి 18 -2 -70వ తారీఖులోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. అప్లికేషన్ యీ దిగువ పేర్కొనినట్లు రూ. 1 ఎం. ఓ. చేసి పంపవచ్చును. శేష అయా ప్రాంతాలలో స్వయముగా పొందవచ్చును.
S. G. V. Ag. Institute,
Rama Rao Peth, KAKINADA-4.

ఆత్మకూరు గ్రామపంచాయితి
(కర్నూలు జిల్లా)
చేలము టెండరు నోటీసు
1970 - 71 వ సంవత్సరమునకు ఆత్మకూరు పంచాయితీకి చెందిన (1) వరకు సంత (2) దిన కూరగాయల సంత (3) బస్టాండు (4) బండ్ల మెట్టులు (5) కసాయిలాలు (6) పాంపుపు పారిక్కిట్టు వీటి రుసుములు వసూలుచేయు హక్కు (7) బస్టాండు స్టాల్సు 1970 - 71 వ సంవత్సరమునకుగాను రు., 1970—71 వ సంవత్సరమునకు పంచాయితీ పరిధిలో పంచాయితీ ఆఫీసులో శ్రీ ఎ.జి.కన్నాటిన్ ఆఫీసరువారికి రాగి శేక వారి అనుమతి పొందిన వారికి గాని బహిరంగముగా వేలం చేయబడును. వేలంనందు పాల్గొనదలచినవారు పరిధ్యున వారిచ్చి నర్టిఫికెట్లు శ్రీ తహశీల్దార్లు వారిమండి పొంది వేలపరి నిర్ణయం చేసిన దరావత్తు చెల్లించి వేలంలోపాల్గొనవచ్చును. మరియు ఇందుకు సంబంధించిన తదితర వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.
1970 - 71 వ సంవత్సరమునకు ఈ సంతాయితీకి కావలసిన స్టేషనరీ సమకూర్చుటకు 4—3—70వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు టెండర్లు యిచ్చుకోవచ్చు. అదేదినము సాయంత్రము 4 - 30 గంటలకు టెండర్లు తెరవబడును. ఇందుకు ధరావత్తు రు. 50/- లు చెల్లించి రశీదు పొంది టెండర్లు యిచ్చుకోవలయును.
(సం.) జి.సి హెచ్. బాలఅంకిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు.
ఆత్మకూరు గ్రామపంచాయితి, 6—2—70.

ఉష్ణ దేశముల వ్యవసాయములో
కామన్వెల్తు స్కాలర్‌షిప్ అండ్ ఫెలోషిప్ ప్లాన్ ట్రినిడాడ్ అండ్ టుబాగో పోస్టు గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్స్
ట్రినిడాడ్, పెంటి. ఆగస్టులోని వెస్టిండీస్ యూనివర్సిటీలో ఉష్ణదేశములలోవ్యవసాయము అనేవిషయముపై పోస్టుగ్రాడ్యుయేటు స్టడీస్/రీసర్చి దరఖాస్తులు పోస్టుగ్రాడ్యుయేటు డిగ్రీ 1970 నుంచి అమలులోకి రాగలకావున్నట్లు స్కాలర్‌షిప్స్ మంజూరుకు భారత పౌరులనుంచిన్నీ, పిక్కింపౌరులనుంచిన్నీ దరఖాస్తులు కోరబడుచున్నవి.
విలువ :—ఈస్కాలర్‌షిప్‌లో రానుపోను ప్రయాణ ఛార్జీలు, తగినంతగా మెయింటెనెన్సు అలవెన్సులు, ఇతర గ్రాంటులు చేరియుంటుంది.
అర్హత: - అభ్యర్థులు ఒకగుర్తింపబడిన సంస్థనుంచి, దరఖాస్తు చేయునప్పుడు యూనివర్సిటీ ఆఫ్ వెస్టిండీస్ అగ్రికల్చర్‌నందు మొదటిడిగ్రీలేదా సమానార్హత పొందియుండవలెను.
2. అభ్యర్థులకు 1 అక్టోబరు 1970 నాటికి 35 సంవత్సరములకు పైబడి వయసు వుండరాదు.
దరఖాస్తు ఫారములు స్వీకరించుటకు ఆఖరు తేది 25 ఫిబ్రవరి 1970.
దరఖాస్తు పంపుటకు అభ్యర్థనలు ఈ మంత్రిత్వశాఖకు 21 ఫిబ్రవరి 1970 లోగా చేరవలెను. అటుతర్వాత ఎట్టి అభ్యర్థనలను పరిశీలించరు.
దరఖాస్తు ఫారం, ఇతర వివరములకు స్వంత చిరునామాగల స్టాంపులు అంటించని (23 సెం. మీ × 10 సెం.మీ.)కవరును ఈక్రింది చిరునామాకు పంపవలెను.
మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ & యూత్ సర్వీసెస్
ఇ ఎన్. 4 సెక్షన్, 'బి' వింగ్, శాస్త్రీభవన్, న్యూఢిల్లీ-1
davp. 69/592

రాష్ట్రాన్ని ఒకే ఆహార మండలం చేయాలి

మండలిలో పట్టాభిరామారావు డిమాండు: గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞతా తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: రాష్ట్రంలో కొనసాగుతున్న ఎత్తివేయుటకు ప్రభుత్వం నిర్ణయించి కొనసాగుట ప్రజలకు ప్రయోజనకరం కాగలదని నిన్న సాయంకాలం శాసన మండలిలో, ఉభయసభల సంయుక్త సమావేశంలో గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే తీర్మానం ప్రతిపాదిస్తూ శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు పేర్కొన్నారు.

ఈ నిర్ణయంతోపాటుగా ఆరలో రాష్ట్రం అంతటినీ ఒకే ఆహారమండలంగా చేయుటం జరగగలదనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. గాంధీ శతజయంతి సంవత్సరం ముగిసేలోగా ప్రభుత్వ బంజర్లను భూమిలేని పేదలకు పంపిణీ చేయుటం పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉభయసభల సమావేశంలో గవర్నరు ప్రసంగం సందర్భంగా జరిగిన సంఘటనలను ప్రస్తావించి, యూ దోరణి ఒడు శోచనీయం అనీ, కిన్ని రాష్ట్రాలలో ఇప్పటికీ ప్రజాస్వామ్య సంప్రదాయాలకు ప్రమాదకరమైన పరిస్థితులు నిర్మాణం యూ తరుణంలో యూ రకమైన దోరణి ప్రజాస్వామ్యహితం కాదని, శ్రీ పట్టాభిరామారావు అన్నారు. ఇంత వరకు అధికారపక్షం స్థానాలలో కూర్చున్న కొందరు సభ్యులు ఇప్పుడు చేదిపర్గంగా ఎల్లప్రతిపక్ష స్థానాల్లో కూర్చొనుట విచారకరం అని అన్నారు. తెలంగాణా సమస్య పరిష్కారానికి క్లిష్టమైన విషయం కాదు. తగిన సమ్మోదనం వుంటే సమస్య పరిష్కారం సాధ్యం కాగలదనీ ఒక శేష అంగీకారానికి రాలేని పక్షంలో ఢిల్లీలో పెద్దల సహకారంతో, వారు చెప్పిన పద్ధతి అనుసరించి సమస్య పరిష్కరించుకొని ఆ విధంగా ఉభయ ప్రాంతాల ప్రజల సౌహార్దతతో మెలగుటకు కాబుందా రాష్ట్ర సమగ్రతకు, అభివృద్ధికి దోహదం చేయ సమ్మతమని శ్రీ పట్టాభిరామారావు సూచించారు.

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో నక్సలైట్ల ఉద్యమాన్ని అదుపు చేసినందుకు, రాష్ట్ర పోలీసు వ్యవహారాల మంత్రిని, పోలీసుశాఖ సిబ్బందిని అయిన అభినందించారు. ఉద్యమం ఇప్పుడు తగ్గుముఖంపట్టినా ఇంకా ఆలస్యం చేసేందుకు ప్రభుత్వం తగిన శక్తిస్తోమతనుసంపాదించుకోవాలనియాయన అన్నారు. అందుకు 1969 డిసెంబరులో అంతమయిన భారత ప్రభుత్వ ప్రెసిడెంటు పరిపాలన పట్టాన్తిని రాష్ట్రం మరొక సారి పట్టం ఏర్పాటు చేసుకోవాలనియాయనన్నారు.

కర్నూలు జిల్లాలో మొన్నటి వరకు ఉండిన వెనుకబడిన తాలూకాలు ఇప్పుడు పాటికంటె కించెం మెరుగయిన యితర తాలూకాలతో పాటు ఒంగోలు జిల్లాలో చేర్చుటంవలన యీ వెనుకబడిన తాలూకాలకు ఏమి ప్రయోజనం కలుగగలదనియాయన సందేహం వెలిబుచ్చారు.

రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన అధికారుల ద్వారా యీ తాలూకాలకు తమ పాటా ఇక ముందు కూడా కొనసాగుతుందనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

కొత్త జిల్లా 6 తాలూకాలు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధికార పరిధిలోనను, ఎలో రెండు జిల్లాలు ఆంధ్ర విశ్వవిద్యాలయ అధికార పరిధిలోను ఉండటం వలనే, అన్ని తాలూకాలకు కే యూనివర్సిటీ క్రింద ఉండటం సముచితం కనుక, ఆ రెండు యూనివర్సిటీ చట్టాలను సవరించటం అవసరం కాగలదని ఆయన అన్నారు.

---oto---

బీహార్‌లో మంత్రి వర్గ విస్తరణం
పి. ఎస్. పి. కొత్త ధోరణి

పాట్నా, ఫిబ్రవరి 10: బీహారులో మంత్రివర్గ విస్తరణ సమస్య పై కొత్త కాంగ్రెస్ ప్రజాస్వామ్య పార్టీ, లోక్‌తాంత్రిక కాంగ్రెస్ నాయకుల మధ్య నిన్న సమాలోచనలు జరిగాయి.

కొత్త కాంగ్రెస్ శాసన సభా పక్షం నాయకుడు శ్రీ దరోగరాయ్ నిన్న ఉదయం రాష్ట్ర పి. ఎస్. పి. కార్యాలయంలో పి. ఎస్. పి. నాయకుడు శ్రీ శిబ్‌కుమార్‌తోను, లోక్‌తాంత్రిక కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అబ్దుల్ గఫూర్‌తోను చర్చలు జరిపారు.

ఈ చర్చల సర్వసమంగా శ్రీ శిబ్‌కుమార్ ఢిల్లీలోవున్న అఖిలభారత పి. ఎస్. పి. కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్‌తో టెలిఫోన్‌లో చర్చలు జరిపారు. ఆయనను వెంటనే పాట్నాకు రావలసిందిగా అప్పగించారు. శ్రీ భాసిన్ మంగళవారం పాట్నాకు వస్తున్నారు.

బీహారు శాసనసభలో పి. ఎస్. పి. సభ్యులు 17 మంది వున్నారు. బీహారులో ఏర్పడే మంత్రివర్గంలో పి. ఎస్. పి. పాల్గొనడమనేది జాతీయ కార్యవర్గం తుది నిర్ణయం మీద ఆధారపడి వుంటుందని శ్రీ ప్రేమ్‌భాసిన్ ఢిల్లీలో ప్రకటించారు.

ఇది ఇలా వుండగా పాత కాంగ్రెస్ పి. పి. పి. కార్యదర్శి శ్రీ అంబికాశరన్‌సింగ్ నిన్న ఒక ప్రకటన చేస్తూ పాత కాంగ్రెస్, జనసంఘం స్వతంత్రపార్టీలతో ఏర్పడిన సంయుక్త విధాయకదళాలు పూర్తి మెజారిటీ కలదని, ఈ దళ్ నాయకత్వానికి రాజీనామా చేసిన శ్రీ రామానందతివారీ స్థానే కొత్త నాయకుని ఎన్నిక జరగగలదని చెప్పారు.

ఢిల్లీలో సోవియట్ ఉద్యోగి అదృశ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ఇక్కడ సోవియట్ సమాచార కేంద్రంలో పని చేస్తున్న సోవియట్ అధికారి ఒకరు మొన్న సాయంకాలంనుంచి కనపడటం లేదని తెలుస్తోంది.

ఈ అధికారి పేరు వెల్లడించటానికి సోవియట్ సమాచారకేంద్రం నిరాకరించింది. అయితే ఆయన పేరు శ్రీ జెజ్మన్ అని పోలీసు శాఖ ద్వారా తెలియవచ్చింది.

ఈ అధికారి అదృశ్యం అవటం గురించి సోవియట్ రాయబార కార్యాలయం వారు ఢిల్లీ పోలీసులకు విదేశాంగ శాఖకు తెలియపరిచారు.

ఈ అధికారి ఏ విదేశీకార్యాలయంలో పైనా ఆశ్రయం తీసుకొని వుంటారేమో అని ఇక్కడ అధికారులు విచారణలు సాగిస్తున్నారు.

శ్రీ జెజ్మన్ కనిపించక పోవటానికి ముందు మొన్న ఇక్కడ ఒక సినిమా హాలులోకి వెళ్లటంగమనించబడింది.

ఈ జాడ తెలియని సోవియట్ అధికారి పేరు శ్రీ యూరీజెజ్మన్‌గా నమోదు అయినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

ఈయన జాడ తెలుసుకోనటానికి అధికారులు కృషి చేస్తున్నట్లు పోలీసు శాఖ ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

---o---

ప్రధానితో బన్సీలాల్ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ మొన్న ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నారు. చండీగఢ్‌పై పంజాబ్ నిర్ణయంవల్ల హర్యానాలో ఏర్పడిన పరిస్థితిని ప్రధానికి శ్రీ బన్సీలాల్ వివరించినట్లు తెలుస్తోంది.

మార్చి 10 న రాష్ట్రప్రభుత్వ సిబ్బంది లాంఛనపు సమ్మె

ఎన్.జి.ఓ. ల సంఘం కార్యవర్గ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) గుంటూరు, ఫిబ్రవరి 10:

తాము సూచించిన 11 కోర్కెలను ప్రభుత్వం ఆమోదించనందుకు నిరసనగా రెండున్నర లక్షలమంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు మార్చి 10వ తేదీన సమ్మె చేస్తారని, ఆంధ్రప్రదేశ్ ఎన్, జి. వో. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నిన్న ఇక్కడ ప్రకటించారు.

మొన్న నిన్న రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘం సుదీర్ఘంగా ఈ కోర్కెలపై చర్చలు జరిపిన అనంతరం శ్రీ శ్రీరాములు పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ పరిస్థితుల్లో సమ్మెకు నిర్ణయించవలసి వచ్చినదే విచారించారు. మార్చి 11 వతేదీన కేరళ, ఉత్తరప్రదేశ్, బరిస్సా, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు కూడా తమ కోర్కెల సాధనకు సమ్మె చేయగలరని ఈ మేరకు అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘం నిర్ణయించిందని ఆయన చెప్పారు. శ్రీ శ్రీరాములు సమ్మెకు ప్రధాన కార్యదర్శి. అదే రోజున ఇతర రాష్ట్రాలలోని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు సమ్మె చేస్తున్న రాష్ట్రాలపట్ల సంఘీభావంగా ప్రదర్శనలు జరుపుతారనీ ఆయన చెప్పారు. దేశంలో మొత్తం రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు దాదాపు 45 లక్షల మంది వున్నారు.

సమ్మెకు అధ్యక్షుడు శ్రీ అరవింద్ ఘోష్ పశ్చిమబెంగాల్‌లో ముఖ్య కార్యక్రమాల సమాలోచనలు జరగనందున ఇక్కడ జరగవలసివున్న సమ్మెకు కార్యవర్గ సమావేశం సాధ్యం చేసినట్లు శ్రీ శ్రీరాములు చెప్పారు.

ఆంధ్రప్రాంతం ఉద్యోగులపట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షను శ్రీ శ్రీరాములు విశదంగా వివరించారు. తెలంగాణా ఉద్యమంలో పాల్గొని 37 రోజులు సమ్మె చేసిన ఆ ప్రాంతం ఉద్యోగులకు పెంపుగా పరిగణించి జీతాలు యిచ్చారని, సెలవు లేని వారికి భవిష్యత్తు సెలవు జమ కట్టుకొని విధంగా జీతాలు చెల్లించారని కాగా 3 నెలలనుండి అసలు కాకుండా వున్న కొటారి సంఘం సిఫార్సుల అమలు కోసం ఒక రోజు సమ్మె చేసిన ఆంధ్రప్రాంతం ఉపాధ్యాయులకు జీతం కోత పెట్టారని, ఇది ప్రభుత్వ ద్వంద్వ విధానానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ మొండి వైఖరి మానాలంగానే మార్చి 11 వ తేదీన సమ్మె చేయాలని నిర్ణయం గైకొన్నట్లు ఆయన చెప్పారు. 10 సంస్థలకు చెందిన ఐక్య కార్యాచరణ సమితి సమ్మెకు ఆధ్వర్యం వహిస్తుంది. సమ్మె కార్యక్రమానికి రెండు రోజుల్లో హైదరాబాద్ తుది రూపం యివ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.

రాజకీయ, ట్రేడ్ యూనియన్ హక్కులు సాధన, దమన నీతికి ఉద్వాసన, కరువు భత్యం నిర్ణయించేటప్పుడు జాతీయ సూత్రం పాటించాలని కోరడానికి మార్చి 10 వ తేదీ దేశ వ్యాప్తంగా ప్రదర్శన జరపాలని జనవరి 3 వ వారంలో బొంబాయిలో జరిగిన అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాన్య నిర్ణయించిన విషయం విదితమే.

మార్చి 10 వ తేదీన సమ్మె చేయడానికి నిర్ణయించిన 5 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని శ్రీ శ్రీరాములు వివరించారు.

గ్రామాధికారుల పట్ల రెవిన్యూమంత్రి ప్రవర్తనను తీవ్రంగా విరసిస్తూ రాష్ట్ర ఎన్. జి. ఓ ల సంఘం కార్యవర్గం తీర్మానించింది. గ్రామాధికారుల న్యాయమైన కోర్కెలకు మద్దతును ప్రకటించింది. ఉపాధ్యాయుల పాంచ ప్రకారం అవసరమైన సూచనలు చేసి కమిటీ సంఘం సిఫార్సులను అమలు చేయడంలో ప్రభుత్వ ఉదాసీన వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ, సరి తీర్మానం చేశారు. మార్చి 10 వ తేదీ సమ్మె జయప్రదం చేయవలసిందిగా ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

నిన్న సాయంత్రం ఎన్. జి. ఓ ల సంఘం భవనంలో జరిగిన బహిరంగ సభకు జిల్లా ఎన్. జి. ఓ ల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. వెంకటకొండయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు బొంబాయి ఎన్. జి. ఓ. ల సంఘం నాయకుడు శ్రీ ఆర్. జి. కార్నిక్, ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వ. ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి.సత్యనారాయణ ఉద్యోగ సంఘాల మధ్య ఐక్యతను వివరిస్తూ ప్రసంగించారు. గుంటూరు జిల్లా ఎన్. జి. ఓ. ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దక్షిణామూర్తి వందన సమర్పణ చేశారు.

బీహార్‌లో మంత్రివర్గం సమస్య
ఎస్. ఎస్. పి. నాయకుల విభేదాలు

పాట్నా, ఫిబ్రవరి 10: నిన్న అత్యవసరంగా ఏర్పాటు చేయబడిన బీహార్ అసెంబ్లీలోని సంయుక్త సోషలిస్టు పార్టి సమావేశం నేటి మధ్యాహ్నానికి వాయిదాపడింది. నిన్నటి సమావేశం 10 నిముషాలు మాత్రమే జరిగింది.

ఈ సమావేశాన్ని తాము ఏర్పాటు చేయకపోయినందుకు సమావేశం క్రమబద్ధం అయింది కాదు అని ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ శ్రీ తివారీ అన్నారు.

రాష్ట్ర పార్టి అధ్యక్షులు శ్రీ యు. ఎస్. వర్మ లేదా సమావేశాన్ని ఏర్పాటు చేయటంలో పాంతికమైన లోపాన్ని నేను ప్రజాస్వామ్యవాదిని కనుకపట్టించుకోనలేదని శ్రీ తివారి చెప్పారు.

తాము విరాకరించిన ఎస్. వి.డి. ఉన్నదని శ్రీయుతులు శివానంద్, ఫెర్నాండెజ్ అనిన మాట పై వ్యాఖ్యానిస్తూ ఎస్. వి. డి. చాలకాలం క్రితం భర్త గతించిపోయిన హిందూ వితంతువు లాగా వుందని ఆయన అన్నారు.

సమావేశం ఫలితం గురించి వ్యాఖ్యానించుటకు శ్రీ ఫెర్నాండెజ్ నిరాకరించారు.

శ్రీ శివానంద్ ఏమాత్రం ఇలా అన్నారు: రేపు మళ్లీ కలుసుకుంటున్నాము. ఈ లోపుగా, పరిస్థితి పై చర్చ కొనసాగిస్తాము, అంతే అని అన్నారు.

చాలా చికాకు పడివున్న శ్రీ తివారీ, విశేషంలకు రాష్ట్ర జనసంఘ జారీ చేసిన ఒక కరపత్రం చూపించారు. ఆ కరపత్రంలో ఎస్. ఎస్. పి. కోర్కెలు కొన్ని మూర్కమైనవని, అభివర్ణించబడింది. అయినా వేసు పీరితోకలసి వుండాలటఅని శ్రీ తివారీఅన్నారు.

అఖిలభారత ఎస్.ఎస్. పి. పార్టీయిర్మన్ శ్రీ కర్పూరిఠాకూర్ జోక్యం చేసుకుని, కనీసం యిప్పుడైనా తమను వదిలి పెట్టవలసిందని విలేకరులను కోరారు.

శాసన మండలికి శ్రీరషీద్ నామినేషన్
జనసంఘ్ నాయకుని అక్షేపణ

హైదరాబాదు, ఫిబ్రవరి 10: నిన్న శాసన మండలిలో జనసంఘం నాయకుడు శ్రీ వి. రామారావు సభలో సభ్యుడుగా మాజీ—కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. శ్రీ ఎం. ఎ. రషీద్‌ను గవర్నరు నియమించడం చట్ట విరుద్ధమంటూ ధర్మ సందేహాన్ని వ్యక్తం చేశారు.

రాజ్యాంగంలోని 171 వ మాత్రం ప్రకారం లలిత కళలు, సాంఘిక సేవ, విజ్ఞాన రంగాలలో ప్రముఖులైన వారిని మాత్రమే సభా సభ్యుడుగా గవర్నరు నామినేట్ చేయవలసివుందన్నారు. అయితే శ్రీ రషీద్ ఇందులో ఏ ఒక్క రంగానికి చెందరని, అందువల్ల ఆయన నామినేషన్ చట్టవిరుద్ధమని, ఆయనను సభలో కూర్చోనివ్వరాదని శ్రీ రామారావు వాదించారు.

దానికి అధ్యక్షులు శ్రీ పీదతల రంగారెడ్డి, సభ్యులు తనను విడిగా కలుసుకో వి తన ధర్మ సందేహం సహేతుకతను గురించి నచ్చచెప్పాలని కోరారు. నామినేటెడ్ సభ్యుడు శ్రీ అజాముద్దీన్ మరణించినందున ఆయన స్థానే శ్రీ రషీద్‌ను గవర్నరు నామినేట్ చేశారు.

తుపాను బాధితుల సహాయ డబ్బు దుబారా
శాసన మండలిలో జూపూడి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: తుఫాను బాధితులకోసం కేటాయించిన డబ్బు న్యాయంగా నష్టపడిన పేద ప్రజానీకానికి అందడం జరగలేదని దాదాపుగా దుబారా అవుతున్నదని అధికారులు యిందు గురించి చిన్నాత్రము లక్ష్యం వహించడం లేదని శాసన మండలిలో నిన్న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చలో పాల్గొంటూ శ్రీ జూపూడి యజ్ఞనారాయణ జి. సం అన్నారు.

తుఫాను వలన జరిగిన నష్టాలను వివరిస్తూ, తల ఎత్తుకు తిరుగలేని స్థితిలో రైతు ఉన్నాడని ఆయన అన్నారు. ఆర్థిక సహాయం విషయం చూస్తే రాష్ట్ర ప్రభుత్వంధగ్గర డబ్బు లేదని కేంద్రప్రభుత్వం నుంచి డబ్బు తెచ్చుకోలేకపోయామని ఆయన విమర్శించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీమతి ఇందిరాగాంధీ అనుయాయుడు అయి ఉండి కూడా ప్రతిపక్ష పార్టీ అయిన డి. ఎం. కె. తెచ్చుకున్నంత డబ్బు కూడా తెచ్చుకోనలేక పోవడం అసమర్థతా? చేతకానితనమా అని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో సహాయం సక్రమంగా అందలేదన్నారు. ఉన్న పరిస్థితిని తహసీల్దారులకు తమను నివేదికలలో పొందుపరచకపోవడం జరిగిందన్నారు.

గృహనిర్మాణ కొరత విపరీతంగా పెరుగుతున్నదని, ప్రభుత్వం గృహనిర్మాణాన్ని పూర్తిగా చేపట్టే స్థితిలో లేదు గనుక ప్రయివేటు సంస్థలు కూడా గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టనివ్వాలని సూచించారు.

ఉద్యోగ సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వం గట్టికృషి చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. శాంతి భద్రతలను పూర్తిగా కాపాడుతున్నదని పార్టి రాజకీయాలతో జోక్యం పెట్టుకోకుండా పోలీసు అధికారులు పని చేయాలని ఆయన అన్నారు.

విద్యార్థులలో నీతి నియమాలను క్రమశిక్షణలోజొరబాటుకు కొరవడుతున్నదని క్రమశిక్షణను, నీతిని గురించి ఉద్బోధించడానికి విద్యాసంస్థలలో రోజు కొంత సమయం కేటాయించాలని ఆయన సూచించారు.

ఒంగోలు జిల్లా విభజనం విషయంలో ప్రభుత్వం చాల తొందరపాటు చూపుతున్నదని పు

తెలంగాణా సమస్య దాటవేయడంవల్ల తీవ్ర పరిణామాలు

శ్రీ నూకల రామచంద్రారెడ్డి హెచ్చరిక

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 10: ప్రజాభిప్రాయానుసారం తెలంగాణ సమస్యను పరిష్కరించడానికి బదులుగా సమస్యను తాత్కాలికంగా దాటవేసి ఏదో కన్నీ ఆటంకాలబోలెడు పిర్యాట్లతో ప్రజాక్షేమాభివృద్ధిపాటు అధికారం పక్షం ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల ఆ ప్రాంతంలో అధికారపక్షం విరుద్ధ వివాదాలకు దారితీసి, పరిణామాలు మరింత తీవ్రంగా సమస్యని వెడు శాసనసభలో తెలంగాణా బిల్లుసంఘటన వాయిదాపడు శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిట్టగా హెచ్చరించారు.

గవర్నరుకి ధన్యవాదాలు తెలిపే తీర్మానపై నేడు రెండవరోజు చర్చలో నిర్మాణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, జనవ్యాపకత్వంతో శాశ్వత పరిష్కారం సూచించమని అది మినహా పురోగమించిన పరిష్కారం అయినా ప్రజా హృదయాలను మరింత రగిలించగలదని ఆయన అన్నారు.

ఏ ప్రాంతంలో మిగిలే డబ్బు ఆ ప్రాంతంలోనే ఖర్చుపెట్టాలని ఆయన వాదించారు. ఆ విధంగా చివరకు ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని బాతరుపెట్టకపోవడం విచారకరమన్నారు.

ప్రాంతీయ సంఘం అధికారాలు పెంచి పండువలన ప్రజల సంతృప్తి చెందబోరని ఆయన చెప్పారు. మామూలుగా జరిగే అభివృద్ధియే జరగకుండా ఉన్నప్పుడు ప్రాంతీయ అభివృద్ధికోసం నిధులు కేటాయించాలని అని చెప్పడం హాస్యాస్పదమని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ఒంగోలుజిల్లా ఏర్పాటు

ఒంగోలు జిల్లా ఏర్పాటు స్వప్రయోజనాల కోసం చేసిన ఏర్పాటు అని ఆయన విమర్శ చేశారు. ఒంగోలుజిల్లా ఏర్పాటుకు అవసరమైన భవనాలు లేవని విజయనగరం జిల్లా విషయంలోఅయితే ప్రభుత్వ కార్యకలాపాల కోసం భవనాలు సిద్ధంగా ఉన్నాయని లోగడ అంగీకరించికూడా విజయనగరం గురించి పట్టుదా చేసి ఒంగోలు జిల్లా ఏర్పాటు చేయడం లోని ఆంతర్యం ఏమిటని అడిగారు. ఒంగోలు పశ్చిమ ఖాళీ భూములన్నీ కేటాయించి యిస్తే నిర్మాణానికి ప్రభుత్వ భవనాలకోసం కేటాయించాలని ఆయన సూచించారు.

పరిపాలనలో ఆదర్శ నిర్మాణాల కోసం హృదయ పూర్వకమైన కృషి జరుగాలని ప్రత్యక్షపాలన అవసరమని చెబుతూ, గ్రామాణ విద్యుదీకరణ విషయంలో స్థానిక సంస్థల పథకాలు పంచాయతీలు ఏ మాత్రము తీసుకోకుండా యిష్టం వచ్చినట్లు పథకాలు చేపట్టడం జరుగుతున్నదని ఈ విధంగా ప్రతి పథకంలోను కొందరు వ్యక్తులు తయారయి కొంత వాటా స్వాహా చెస్తున్నారని శ్రీ రామచంద్రారెడ్డి విమర్శించారు.

అంతకు ముందు శ్రీ కుడి పూడి ప్రభాకరరావు (పి. డి. పి.) తెలంగాణ సమస్య పరిష్కారం కోసం జనవ్యాప్త సేకరణ జరుగాలని ధర్నా చేసే వాయుకులను గురించి చేసిన ఒక సవరణను ప్రస్తావిస్తూ, తామందరము ప్రతి సంవత్సరము తమ అస్తులు ఆదాయాల వివరాలు ప్రభుత్వానికి దాఖలు చేస్తున్నామని, కావలంటే వాటి విషయంలో విచారణకు కూడా సిద్ధంగా ఉన్నామని ప్రతి సవాల్ చేస్తూ ఎవరో కొందరు లంచగొండి వక్తుల ద్వారా అస్తులు సంపాదించుకుంటే అందరు అలాగే ఉన్నారని అసత్యమైన ఆరోపణలు చెయడం భావ్యం కాదని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

జనవ్యాప్త సేకరణకోసేవారు నిజమైన ప్రజా వాయుకులు గాదని ప్రజాభిప్రాయాన్ని వారు ప్రతిబింబించజేయడం లేదని, ఆ వాదం చేసే వారి అస్తులు చూస్తే ప్రజా వాయుకులను ఆవి పేరుతో ఎంత ఆస్తి సంపాదించారో తెలుస్తుందని శ్రీ ప్రభాకరరావు అన్నారు.

దాక్షర్ల ప్రముఖేటు ప్రాజెక్టు రద్దు చెయడం వలన ప్రజలకుయిబ్బంది ప్రభుత్వానికి ఖర్చు అవుతున్నదని, ప్రభుత్వం లూ విషయంలో వెంటనే పునరాలోచన చేయాలని ఆయన అన్నారు. హార్టికల్చరింగ్ సంఘాలకు ఎన్నికలు జరుగాలని హైకోర్టు యిచ్చిన తీర్పును ప్రభుత్వం ఖాతరు చెయక పోవడం విచారకరమని కోర్టుల తీర్పులు లూ విధంగా అగౌరవపరచితే ప్రజాస్వామ్యం ఎలా మనగలదని అన్నారు.

రెండవరోజు చర్చ

తుపానుబాధితుల విషయంలో ప్రభుత్వం చాలలక్ష్యంగా వ్యవహరిస్తున్నదని నేడు శాసన సభలో గవర్నరుకు ధన్యవాదాలు తెలుపే తీర్మానంపై రెండవరోజు చర్చలో పాల్గొంటూ అనేకమంది సభ్యులు నిరసనం వ్యక్తం చేశారు.

తెలంగాణా సమస్యను పరిష్కారం జరుగాలంటే ప్రభుత్వం తెలంగాణా ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా వ్యవహరించాలని ఆంధ్రప్రాంతం సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య (కాం) అనగా తక్షణమే తెలంగాణను వేరురాష్ట్రంగా ఏర్పాటు చేయాలని మరొక ఆంధ్రప్రాంతం సభ్యుడు శ్రీ చిట్టిపి వెంగయ్య ఇం. అన్నారు.

తుపానువలన జరిగిన నష్టాన్ని జరిగినట్లుగా అధికారులు ప్రభుత్వానికి తెలుపలేదని, ప్రభుత్వ సహాయం బాధితులకు సకాలంలో పూర్తిగా అందనేలేదని కేంద్ర ప్రభుత్వం నుంచి కావలసినంత సహాయం రాష్ట్ర ప్రభుత్వం తెలేకపోవడం దురదృష్టకరమని సభ్యులు అన్నారు.

బంజరు భూములు నిజమైన పేదవారికి అందడం లేదని శ్రీ కాడిపూడి ప్రభాకరరావు పి. డి. పి. అన్నారు. పట్టాలైటులు వంటి సంఘ వ్యతిరేకులను అణచడానికి పి. డి. చట్టం అవసరమని అయిన ప్రభుత్వ చర్యను సమర్థించారు. ఆందోళన చేసేవారి కోర్కెలను ప్రభుత్వం తీరుస్తున్నదని భావం ప్రజలలో కలుగుతున్నదని ఆంధ్ర ఉద్యోగుల సమస్యలను వారు ఆందోళన చేయకముందే పరిష్కరించాలని, ఏ ఆర్మాన్ జిల్లాలలో పుష్ప మెట్ట ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

అస్పృశ్యత నివారణ కోసం ప్రభుత్వం మనస్ఫూర్తిగా పట్టుదలగా కృషి చేయాలని శ్రీ పోలా గుప్పయ్య కాం. అన్నారు. అస్పృశ్యతకి అవకాశ ప్రాంతాలలో హరిజనులను అతి హీనంగా చూస్తున్నారని అన్నారు. హరిజనులకు గృహనిర్మాణం కోసం ఇస్తున్న డబ్బు ఎక్కువ చేయాలన్నారు.

శైవులు పేదప్రజలు ప్రయాణం పడుడం చాలా కష్టంగా ఉందని వాటి సంఖ్య పెంచడం ఎక్కువ చేయడం అవసరమని శ్రీ గుప్పయ్య అన్నారు.

అస్మదీయులు - తస్మదీయులు

కాంగ్రెస్ పార్టీలో కలహాలను శ్రీ జి. లిఅప్పారావు స్వతంత్ర, ప్రస్తావిస్తూ అస్మదీయులు, తస్మదీయులు తిగాడాలవల్ల దేశం అరాచకం పాలు అవుతున్నదని గవర్నరు తమ ప్రసంగంలో చెప్పకపోవడం విచారకరమన్నారు. ఇండికెట్, సిండికేట్‌లు వీరు దుర్మార్గపరులు అంటే, వీరు దుర్మార్గపరులు అని చిట్టుకటూ అధికారం నిలుపుకోవడం కోసం తమ తగాదాలలో నిమగ్నులై ప్రజల సమస్యలు పట్టిపోలు దేంమీద పడితే పక్కనాట్యం, కుక్కసంగీతం, కోతిప్రదర్శనం వాద్యంలగ పాలనా వ్యవహారాలు తయారయ్యాయని శ్రీ అప్పారావు అన్నారు. ఏ విషయంలో కూడా ప్రభుత్వానికి ఒక నిర్దిష్టమైన విధానం లేదని, ఇన్ని లక్షల జనాభాకు ఒక జిల్లా చొప్పున చేయాలి అని విధానం ఏదీ లేదన్నారు. నలభై లక్షల జనాభా వున్న విశాఖ, శ్రీకాకుళం జిల్లాలనుంచి ఒక పక్క ఎందుకు ఏర్పాటు చెయలేదన్నారు. మూడు సంవత్సరాలనుంచి కరువు వున్న విశాఖపట్నం జిల్లాలో ఎన్నడూలేనే వారికి శిస్తు రద్దు చేసి బదులు ఒక విధానం ఏర్పాటుచేసి సరించడం మంచిదని అన్నారు. విశాఖపట్నంకి తగ్గే వీటివద్దని ఇప్పటికైనా పరిష్కరించాలని అర్థించారు.

తుపానువలన ఇరవై లక్షల రూపాయల వరకు పిలూరులో నష్టం అయితే తగిన సహాయం అందకపోవడం విచారకరమని శ్రీ నూలేటి కృష్ణనారాయణ కాంగ్రెస్ అన్నారు. దెబ్బతిన్న రైతులనుంచి రుణాల బాకీలు మూడు సంవత్సరాలపాటు అడక్కూడదని అడుగుతున్నారు. పరిశోధక అర్థిన్ వెన్నను సమర్థిస్తూ పట్నాలైట్ల కార్యకలాపాలు అరికట్టడానికి ఇది అవసరమన్నారు.

హరిజనులపై జరుగుతున్న అత్యాచారాలను గూర్చి వివరణ చేయడానికి శాసనసభ సంఘం ఒకటి నియమించాలని శ్రీ స్వర్ణ వేమయ్య సి. కమ్యూ. కోరారు.

రాయలసీమలో తెగుళ్ళు పట్టిన పంటలకు రెమిషన్ యివ్వాలని శ్రీ కె. అంజనరెడ్డి కాం. కోరారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజాన్నైన ఆరోపణలు చేస్తూ సభ్యులకి తమ కొందరు సభ్యులు సమర్పించిన పిటిషనుపై ప్రభుత్వం చర్య ఎందుకుతీసుకోలేదని శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు అతి. కమ్యూ అన్నారు.

సమైక్యత కావాలని పక్షపైపున వివాదాలు చెస్తూ, మరొకవైపున తెలంగాణా కోసం పక్క ఉపముఖ్యమంత్రిని, పక్క అడ్వకేట్ ప్రధాన కార్యదర్శిని, ప్రతి శాఖకు ఒక అడనపు కార్యదర్శిని నియమించడం, ఆంధ్ర ఉద్యోగులు వేరు, తెలంగాణా ఉద్యోగులు వేరు, ఆంధ్ర ఉద్యోగుల ప్రమోషనులు వేరు, తెలంగాణా ఉద్యోగుల ప్రమోషనులు వేరుగా చెయడం, ప్రాంతీయ సంఘానికి అదనపు అధికారాలు అప్పగించడం మొదలైనవి నేర్పాటుకు దారితీసే చర్యలు కావా ? అని శ్రీ ప్రగడ కోటయ్య ప్రశ్నించారు. పోరాటం ఈ సమయం ఎంతవరకు సాగిస్తారని ప్రశ్నిస్తూ, ప్రజాభిప్రాయం ఏ విధంగా పుంటే ఆ విధంగా పరిష్కారం జరగాలన్నారు. తెలంగాణా ఉద్యమం నేరిట అస్తులు సంపాదించుకున్నవారు అక్కలు వున్నారని అంటున్నారని, అటువంటివారు ప్రతిపక్షంలోవున్నారో, అధికార పక్షంలో వున్నారో ఒక విధాన సంఘం నేర్పే నిర్ణయం అవుతుందని శ్రీ కోటయ్య సవాలు చేశారు.

మొదటిసారి ఎరుగుల విషయంలోఏర్పాటు చేసిన సంఘానికి అధ్యక్షుడుగా ప్రభుత్వ అధికారిగా పని చేసిన వారిని నియమించడం సబబుగా లేదని, ఎవరయినా జడ్జిని నియమించడం అవసరమని వాదించారు. ప్రభుత్వ అధికారి అధ్యక్షుడైతే సరుల ఎన్నికలు పట్టి పరకు కాలయాపన చెయడానికి అధికార వర్గానికి అవకాశం ఉంటుందన్నారు.

విద్యుత్ మండలిని నిరుద్యోగులకు ఏ ఇంజనీర్లకు ఇచ్చే భృతి అధికారంలో వున్న వారి సిఫార్సులు తెచ్చుకొని వారికి అభిస్తున్నదని, ఈ పక్షపాతం తగదని శ్రీ కోటయ్య చెప్పారు. నెరనిరోధక చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉప సంహరించుకోవడం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చెయడంలోని అర్థం ఏమిటని అడిగారు. దాన్నిచూస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చరలలో సమన్వయం ఏదీ లేనట్లు గోచరం అవుతున్నదన్నారు. భూసంస్కరణలు మనస్ఫూర్తిగా అమలు చెయడంలేదు అందుకు ప్రత్యేక సిబ్బందిని ఎందుకు నియమించరు అని ప్రశ్నించారు. శాంతి భద్రతలు రాష్ట్రంలో రోజురోజుకు క్షీణిస్తున్నవని, హత్యలు గృహాలు, జాదగృహాలు విపరీతంగా పెరిగి పోయాయని, పోలీసులకు వాటి ఆదాయంలో వాటా వుంటున్నదని, ఈ విషయాలు తాను రుజువు చేయగలనని, అవినీతికి పాల్పడిన అధికారులపై ప్రిసిక్యూషన్ జరపాలని కోరితే ఇంతవరకు ఎందుకు జరపలేదని శ్రీ కోటయ్య ప్రశ్నించారు.

తుఫాను బాధితులకు ప్రత్యేక రెమిషన్ అందాలని కోరారు. ఆర్థిక సహాయం వారి చేతికి అందడం లేదన్నారు.

ధాన్యం లేవీ రద్దు చెయడం మంచిదే గాని, పంట తీసుకునే వంటనే ప్రవేశపెట్టాలన్నారు. చెనెత వాడిన రబీలు క్రింద బాకీ ఉన్న కోటి రూపాయలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని ఆయన అర్థించారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలు సమర్థవంతంగా పనిచేస్తున్నదూరాలని శ్రీ అప్పారావు సూచించారు. కోరారు.

బంజరు భూములు నిజమైన పేదవారికి అందడం లేదని శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం జన కాంగ్రెసు అన్నారు.

ప్రజల, శాసన సభ్యుల పట్టుదల ఉన్నదని ప్రభుత్వ పక్షం వాదిస్తున్నప్పుడు, జనవ్యాపకత తెలంగాణాలో జరుపడానికి ఎందుకు వెనుకాడుతున్నారని శ్రీ కె. లక్ష్మీనరసింహారావు టి. యు. ఎస్, అన్నారు. తెలంగాణా సభ్యులు పదేపదేకూడా రాజీనామాచేసి, ప్రజల ముందుకు వెళ్లి పరీక్షచెయడం మంచి మార్గమని అయిన సూచించారు. అంతేకాని పేర్పాటు కావాలనేవారు మాత్రమే రాజీనామాచేసి పోటీచెయాలనడం అర్థరహితమైన వాదమన్నారు.

ప్రజల జిల్లా పరిషత్తు గిడ్డలూరు, మార్కాపురం తాలూకాలు పేరుచెయాలని ఉద్యమకర్తలు సమ్మెటికూడా వాటిని ఒంగోలు జిల్లాలో కలపడం ప్రజాస్వామ్యబద్ధంగా లేదని శ్రీ చుప్పల వెంకయ్య ఇం. ఒంగోలు జిల్లా ఏర్పాటును గట్టిగా వ్యతిరేకిస్తూ చెప్పారు. బిసిం 1972 వరకయినా ఈ రెండు తాలూకాల కరణాల జిల్లాలోనే ఉండనివ్వాలని అయిన అర్థించారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలు సమర్థవంతంగా పనిచేస్తున్నదూరాలని శ్రీ అప్పారావు అన్నారు. కోరారు.

లోగడ ఆంధ్ర ప్రాంతం వారిని తెలంగాణాలో హింసిస్తున్నారనే దుష్ప్రచారంతో తెలంగాణను వేరు రాష్ట్రంగా చేయాలని అనుకుంటే, ఇప్పుడు తెలంగాణా బాగా అభివృద్ధి చెందాక లేనే అలాగరతతో ఆంధ్ర ప్రాంతానికి, ఉద్యోగులకు తీరని అన్యాయం ప్రభుత్వం చేస్తుందని ఆవేదనలో నేర్పాటు అవసరమని వాదిస్తున్నామని శ్రీ వెంకటయ్య అన్నారు. తెలంగాణను వేరు రాష్ట్రం చేస్తే ఇప్పటికే నా ఆంధ్రులు సుఖంగా జీవిస్తారని చెప్పారు.

తుఫాను బాధితులకు స్వల్ప సహాయం అందిందని, కేంద్రం నుంచి సందాను వచ్చి కావలసినంత డబ్బు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చుకోలేక పోయిందంటే ఇది ప్రభుత్వ అసమర్థతయా అని శ్రీ వి. సి. కేశవరావు కాంగ్రెసు ప్రశ్నించారు. ఉద్యోగుల విషయంలో మంత్రుల బోధం ఎక్కువలేం దన్నారు.

శ్రీ కేశవరావు ప్రసంగం పూర్తయిన ముందుపే సభ వరుసగా టీ వాయిదా పడింది.

— — —:o: — — —

ఇందిరా ప్రభుత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 10: పార్లమెంటులో శ్రీమతి ఇందిరాగాంధీ మెజారిటీ సభ్యులు సిద్ధంగా ఉన్నదని, ఆందువల్ల బడ్జెట్ సమావేశాలలో ఇందిర ప్రభుత్వం పడిపోదు అని కాంగ్రెస్ ఉన్నదని తాము భావించడం లేదని లోక్‌సభలో జనసంఘ్ కార్యదర్శి ప్రకాశ్‌వీర్ శాస్త్రి అన్నారు. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికి తమ పార్టీ పరిపక్వమని, దానిని పిడిచడానికి ప్రతిపక్షాలన్నీ వినియోగించుకోగలదని ఆయన చెప్పారు.



7 వ లేదిన ఉభయ శాసనసభల సమిష్టి సమావేశంలో గవర్నర్ ప్రసంగిస్తున్న దృశ్యం.

తెలంగాణాపై ఉన్నత స్థాయి చర్చలు

ఈ నెల 19 పాంతంలో

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 10: నాయుడు మూర్తి, భార్గవ సంఘం సభ్యులు చేసిన రు. 29 కోట్లు తెలంగాణా మిగులుసిధులు, తెలంగాణా సమస్యపై త్వరలో వెలువడే కేంద్రప్రభుత్వ ప్రకటనలో రు. 45 నుంచి రు. 47 కోట్లు దాకా దేశవత్సని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

తెలంగాణా సమస్యపై కేంద్ర ప్రభుత్వ ప్రకటన చేసే ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితోను, తెలంగాణా నాయకులతోను చర్చలు జరిపే అవకాశం వున్నట్లు కూడా ఈ చర్చలు చెబుతున్నవి. ప్రధానమంత్రి శ్రీమతిఇందిరాగాంధి ఏర్పాటు చేసే ఈ సమావేశం ఈ నెల 19 న గాని తర్వాత కన్ని రోజులకు గాని జరగవచ్చునని తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వ ప్రకటనలో ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ సంఘానికి విస్తృత అధికారాలు ముఖ్యంగా ప్రణాళిక, అభివృద్ధి రంగాలలో ఇవ్వడం తెలంగాణా ఉద్యోగుల సమస్యను పరిష్కరించడానికి సరైన చరలు తీసుకోవడం ఉపాధి కల్పన విషయంలో అధికారాలు వికేంద్రీకరణ చెయడం జరగవచ్చునని తెలుస్తున్నది.

— — —:o: — — —

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: విదేశాలనుంచి మన దేశానికి యాత్రికులు వస్తున్న సంఖ్య 1968 లో కంటే 1969 లో 30 శాతం పెరిగింది.

సుప్రీం కోర్టు తీర్పు

1 వ పిజి తరువాయి

పట్టవాడైకనపరుచుమేనని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

జాతీయం చేయబడిన బ్యాంకుల వాటికి సమ్మతిపరంగా బాండ్లను జారీచేసే పథకం సరిఅయినది కాదని కోర్టువారు తెలిపారు. చట్టంద్వారా సమ్మతిపరం ఇవ్వబడిన మొత్తం ప్రస్తుత నిలువను బాండ్ల తగినంత తగ్గించవేశాయని న్యాయమూర్తులు అభిప్రాయం ప్రకటించారు.

జాతి బృహత్ ప్రయోజనాలదృష్ట్యా కాకుండా, రాజకీయ ప్రయోజనాల కోసమే చట్టాన్ని చేశారన్నవాదానికి సిద్ధంగా సంతృప్తికరంగాలేని బుజువు లేదని న్యాయమూర్తులు తెలిపారు.

పన్నుల నిలువను మదింపు చేయడంలో ఆస్తులకు సంబంధించిన ముఖ్యమయిన అంశాలను సమ్మతిపరం పథకంలో మినహాయించారని, అంతేకాకుండా అపంగతమైన, గుర్తింపు లేనటువంటి పాత్రాలను పథకంలో పొందుపరిచారని కోర్టువారు అభిప్రాయపడ్డారు.

బ్యాంకుల జాతీయకరణ శాసనం చేయడంలో పార్లమెంట్‌కుగల అధికారాన్ని కోర్టువారు బలపరుస్తూ, బ్యాంకింగ్ గేరర వ్యాపారం కోసం జాతీయం చేయబడిన బ్యాంకులు వేరే ఆస్తులను కలిగివున్నాయనడానికి ఎలాంటి సాక్ష్యమూ లేదన్నారు. అందువేత ఈ బ్యాంకులపై శాసనంచేసే సమస్య వాదులు వాదించిన విధంగా రాష్ట్ర శాసనసభల పరిధిలో లేదని న్యాయమూర్తులు తెలిపారు.

మెజారిటీ తీర్పులో న్యాయమూర్తి శ్రీ జె. సి. షా ప్రకటించిన మిగిలిన 9 మంది న్యాయమూర్తుల పేర్లివి: న్యాయమూర్తులు ఎస్. ఎం. సిక్రీ, జె. ఎం. షెలాట్, వి. భార్గవ జి. కె. మిట్టర్, సి. పి. వైద్యలింగం, కె. ఎస్. హెగ్డే, ఎ. ఎన్. గ్రోవర్, పి. జగన్ మోహన్ రెడ్డి, ఇ. డి. జువ

108 పేజీలుగల తీర్పును చదవడానికి దాదాపు రెండు గంటలు పట్టింది. తీర్పులోని కొంతభాగాన్ని న్యాయమూర్తి హెగ్డే కూడా చదివారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. హిదయతుల్లా లాల్కారిక రాష్ట్రపతిగా వ్యవహరించినప్పుడు బ్యాంకుల జాతీయ చట్టంపై సంతకాలు చేశారు. అందువేత రాజ్యాంగ ధర్మాసనంలో ఆయన భాగస్వామ్యం వహించలేదు.

పదకొండో న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రాయ్ తన అనారోగ్యం కారణంగా, తీర్పు చదువుటకు రాలేదు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. హిదయతుల్లా లాల్కారిక రాష్ట్రపతిగా వ్యవహరించినప్పుడు బ్యాంకుల జాతీయ చట్టంపై సంతకాలు చేశారు. అందువేత రాజ్యాంగ ధర్మాసనంలో ఆయన భాగస్వామ్యం వహించలేదు.

50 కోట్ల రూపాయలకన్నా గా డిపాజిట్లు వున్న 14 పెద్ద బ్యాంకులను భారత ప్రభుత్వం 1969 జూలై 19 న ఒక ఆర్డినెన్స్‌ద్వారా జాతీయం చేసింది. ఆర్డినెన్స్ స్థానే చట్టం లేదాని 1969 జూలై 25 న పార్లమెంటులో బిల్లు తెచ్చింది. ఆగస్టులోపార్లమెంటు ఉభయసభలు ఈ బిల్లును ఆమోదించాయి. 1969 ఆగస్టు 9 వ తేదీన రాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా బిల్లుపై తమ ఆమోదముద్ర వేశారు.

జాతీయం చేయబడిన 14 బ్యాంకుల పేర్లివి: — సెంట్రల్ బ్యాంకు, బ్యాంకీ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంకీ ఆఫ్ బరోడా, యునైటెడ్ కమ్మర్షియల్ బ్యాంకు, కెనరా బ్యాంకు, యునైటెడ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, దేనా బ్యాంకు, సిండికేట్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు, అలహాబాద్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు.

సుప్రీంకోర్టు తీర్పు : మొరార్జీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 — బ్యాంకుల జాతీయీకరణ పిటిషన్ విషయమయిన చర్చను తొందరపడి గైకొని వుండవలసినది కాదని, కేంద్ర హోమ్ శాఖ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు పరిశీలించినతర్వాత తాము ఒక ప్రకటన చేయగలమని ఆయన అన్నారు.

బ్యాంకుల జాతీయం చెల్లదని సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పుపై కలకత్తాలో కాంగ్రెసు నాయకుడు శ్రీ అత్యంతోష్ వ్యాఖ్యానిస్తూ, ప్రధాని తొండరపాటులో జరిపిన పూర్వచర్యలవలెనే లూ విధంగా తీర్పు ఎచ్చిందని అన్నారు. 1963 నుంచి తమలో చాలామంది బ్యాంకుల జాతీయాన్ని కోరుతున్నట్లు శ్రీ ఫౌద్ అన్నారు. రాజ్యాంగరీత్యా బ్యాంకులను జాతీయం చేసివుండవలసిందని ఆయన అన్నారు.

సామ్యవాద కార్యక్రమంపై స్వార్థపరుల అసత్య ప్రచారం

యువతరం మోసపోరాదు : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

ఇండోర్, ఫిబ్రవరి 10:

ప్రభుత్వం ప్రారంభించిన, ప్రారంభించనున్న సోషలిస్టు చర్యలు దేశంలో ప్రజాస్వామ్యాన్ని అంతమొందిస్తాయని, "స్వార్థపూరిత శక్తులు, పెట్టుబడిదారులు, స్వతంత్రపార్టీ వారు యిటీవల ప్రారంభించిన "అబద్ధపు, పెడత్రోవ పట్టించే" ప్రచారానికి మోసపోవలదని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు యువతరాన్ని హెచ్చరించారు.

శ్రీ ప్రచారం చేసే వారు నిజానికి యథాతథస్థితిని ప్రబోధించేవారని, సమాజపు పాలిగిరు, రాజకీయ వ్యవస్థలో ఎలాంటి మార్పు జరిగినా, వారు తమ స్వార్థపూరిత లక్ష్యాల కోసం వాటిని వ్యతిరేకిస్తారని శ్రీమతి గాంధి విమర్శించారు.

ఇక్కడ ఒక యువజన సభలో ప్రసంగిస్తూ స్వార్థపూరితమైన ఈ ప్రచారాన్ని రాజకీయ, లౌకిక స్థాయిలలో ఎదుర్కొనవలసి వున్నదని, మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజం మారి, పురోగమించాలని అని అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం పరిశీలిస్తున్న పెట్టుబడి అస్తులపై పరిమితి విధించు బిల్లు సంబంధించికూడా నిరాధారమైన ప్రచారాలు జరుగుతున్నవని, పరిశ్రమలో ప్రతి ఇంటి స్వతంత్రం చెయుకోవాలని ప్రభుత్వం ఆర్థిస్తున్నదని పదిమందులు వ్యాప్తి చేయబడుతున్నాయని అన్నారు. ఇది పూర్తిగా నిరాధారమని అన్నారు. ప్రజలను అన్నారు.

ఈ తప్పుడు ప్రచారంపై పోరాటం సాగించవలసిందని, తమ ప్రభుత్వపు సోషలిస్టు చర్యలకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సంపాదించి పెట్టాలని అని యువజనులకు విజ్ఞప్తి చేశారు.

యువజన కాంగ్రెస్, తదితర యువజన సంస్థల ప్రముఖులను పిలిచి చెబుతూ, యువజనం మూలస్తంభంగా లేని రాజకీయ పక్షం మనుగడ సాగించడం సాధ్యం కాదని అని అన్నారు.

దేశానికి భవిష్యత్తులో చెతన వంతమైన నాయకత్వాన్ని సమకూర్చడానికి విజ్ఞానం, క్రమశిక్షణగల యువజనులు జాగ్రత్తగా యువజనశక్తిని పటిష్టం చేయక సవలసిందని శ్రీమతి గాంధి అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ పార్టీలో రెండు సభ్యత్వాలను గురించి ప్రస్తావిస్తూ, ఈ విషయం పరిదా బాద్ సభలో పరిశీలించబడిందని, పార్టీ నిబంధనావళికి సవరణ అవసరమైనందున ఈ సమస్యను యిప్పుడిక పరిశీలనలో వున్నదని, ప్రధాని చెప్పారు.

పార్టీలోని క్రియాశీలక కార్యకర్తలందరూ, పార్టీలో కొత్త సభ్యులను చేర్పడం, నిధులు సేకరించడంలో బాటు పార్టీ కార్యక్రమాలను ప్రజలకు బోధపర్చడానికి రోజుకు కనీసం ఒక గంట కాలాన్ని వినియోగించాలని అని కోరారు.

పార్టీ తన భారీ పథకక్రమాలను త్వరగా ఆచరణలో పెట్టకపోతే, ప్రజాస్వామ్యంలోకి అది పురోగమించలేదని ప్రధాని హెచ్చరించారు.

అంతకు ముందు రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ శుక్లా ప్రసంగిస్తూ, తమ వాద లక్ష్యం నిరోధిస్తే కాదనడానికి ప్రయత్నించి పోలీసు ప్రజలు ప్రధానికి ముద్దతగా వుండగలరని హామీ యిచ్చారు.

మ్యూరియేట్ పొటాష్ 60% K

సిరిని సమకూర్చే ఎరువు పొటాష్

అత్యధిక వరిపంట దిగుబడికి, హెచ్చులాభాలకు మ్యూరియేట్ పొటాష్ అనివార్యమైనది

వరి నాట్లకు ముందు

మ్యూరియేట్ పొటాష్ ఎకరానికి 40 కి. గ్రా + అమ్మోనియం ఫాస్పేటు లేదా డై అమ్మోనియం ఫాస్పేటు కలిపి వాడాలి

నాటిన 3-4 వారాల తర్వాతన్నూ, 6 వారాల తర్వాతన్నూ మొత్తం 35 - 40 కి. గ్రా. మ్యూరియేట్ పొటాష్ తో యూరియా కలిపి వాడిన పొడవైన కంకులు, బరువైన గింజలు, అత్యధిక దిగుబడి వచ్చును.



దేశమంతటా జరిగిన పరిశోధనలలో పొటాష్ పంటలపై వారుటవల్ల 15 % పంట దిగుబడి పెరిగింది. మీరు నేడే పొటాష్ వారుట మొదలు పెట్టండి.

వివరాలకు

ఇండియన్ పొటాష్ సప్లై ఏజన్సీ లిమిటెడ్

పోస్ట్ బాక్సు నెం 1533 సికింద్రాబాదు

నీళ్లు-మీకు ఎచటకు కావలసియున్నా

విల్లర్స్ ఇంజిన్ పంపు సెట్లు వల్ల సిద్ధం

AAA. GV. 48 TL

● విల్లర్స్ ఇంజిన్ పంపు సెట్ ఒక చోటినుండి మరియొక చోటికి సులభంగా కొని పోవడగలదు—కనుక రైతులకు ఎచటకు కావలెనో అచట నీళ్లు సిద్ధం. ● విల్లర్స్ ఇంజిన్ పంపు సెట్ కొనేటప్పుడు రైతులు అరంభపు స్వల్ప పెట్టుబడిని చెప్పింతురు. అయిననూ అత్యధిక లాభము కోసం ఎక్కువ ఫలసాయమును పొందుదురు. ● విల్లర్స్ ఇంజిన్‌లు, పిండి మరలు, గానుగలు, జెనరేటింగ్ సెట్లు మరియు తదితర యంత్ర ఉపకరణములకు విద్యుచ్ఛక్తి నిమిత్తం కూడ ఉపయోగింప బడగలవు. ● దేశమంతటా గ్రీవ్స్ వారి అమ్మకాల అనంతర సర్వీస్ లభిస్తుంది ● విల్లర్స్ ఇంజిన

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. మాఘ శు : పంచమి బుధవారం

1970 సం. ఫిబ్రవరి 11 బుధవారం బుధ:షష్ఠి: రా. 9.37, అశ్విని:రా.1.41 వర్జ్యం: రా. 9.42 మొదలు 11.17 వరకు.

1970 సం. ఫిబ్రవరి 12 గురువారం గురు: శు. సప్తమి : రా. 9.28, భరణి: రా. 2.16. వర్జ్యం:మ. 11.30 మొదలు 1.08 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
సరవర యిప్రియము తన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము సరవ ధర్మపథముల కెల్లన్.
(సుమతి శతకము)

శ్రీ సౌమ్యనామ సం. మాఘ శు. పంచమి బుధవారం

ప్రభుత్వ రంగము: ప్రైవేటు రంగము

---:o:---

ప్రభుత్వరంగము, ప్రైవేటు రంగాలను గూర్చిన వివాదం వ్యర్థమైనదని, నిష్ప్రయోజకమైనదని, కాబట్టి ఆ తగాదాను వదిలిపెట్టి, ఈ రెండు రంగాలున్నూ, జాతీయ అభివృద్ధి కోసం గట్టి కృషి చేయవలసి ఉన్నదని ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ఉద్బోధిస్తున్నారు ఇద్దట ఈ రెండు రంగాల భూమికల విషయమున్నూ ఆమె ప్రస్తావించారు. ఈ వివాదంగాని, లేక అందును గురించిన ఆలోచనగాని వద్దంటే, దేశం యొక్క అభివృద్ధి సాధనలో రెండు రంగాల పాత్ర ఏమిటన్నది ఏమిటని ప్రశ్న వస్తుంది. ముఖ్యంగా ప్రణాళికా పద్ధతిని అభివృద్ధిని సాధిస్తున్నప్పుడు ఇటువంటి విషయాలలో శాస్త్రపద్ధతిని అనుసరించడమేగాక, నిక్కచ్చిగా కూడా వ్యవహరించవలసి ఉంటుంది. అట్లాకాని పక్షంలో ఆలోచనలలో అరాచకం ఏర్పడి జరగవలసిన పనులు జరగక, సాధించవలసి ఉన్న అభివృద్ధి సాధ్యంగాక, ఇప్పటికి గత మూడు ప్రణాళికలలో వలెనే పరిస్థితి తయారై ఊరుకుంటుంది.

మరి అభివృద్ధి అన్న దానిని అనిర్వదనీయ స్థితిలో సాధించడం కష్టం అక్కడ మాటలుగాక, ఫలితాలు కనిపించాలి. ఆ ఫలితాలు ప్రజల జీవన వ్యవహారంలో ప్రతిఫలించాలి అప్పుడే ఆ అభివృద్ధి అభివృద్ధి అవుతుంది. ఈ విషయాన్ని గూర్చి ఆలోచించని పక్షంలో అభివృద్ధి రంగంలో అవ్యవస్థ ఇప్పటికిన్నా తీవ్రతరం కాగల స్థితి ఏర్పడుతుంది.

---:o:---

అందుకే ఇటువంటి వ్యవహారాలలో విశద పద్ధతి అవసరం అనిపిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వరంగం విస్తరణమే సోషలిజం అన్నంత ధోరణిలో ఆలోచనలు, పనులు ప్రచారాదికాలు జరిగిపోతున్నప్పుడు ప్రభుత్వరంగం కూడా తాను ఎంతవరకు ఈ అన్ని పనులను విభాగించుకోగలదో ఆలోచించుకొనవలసిన అవసరం ఉంది ముందుకీలకపరిశ్రమలు, తర్వాత అనేక రకాలైన ఇతర పరిశ్రమలు గూడా ప్రభుత్వరంగంలో ఏర్పడుతున్నాయి. క్రమంగా ప్రభుత్వరంగం వ్యాపారంలోనికి గూడా విస్తరిస్తున్నది. అధికారంలో ఉన్న పార్టీవారు దేశంలో కొన్ని రకాల టోకు వ్యాపారాన్ని కూడా ప్రభుత్వరంగంలోనికి తీసుకురావాలని తీర్మానించి ఉన్నారు. ఆఖరికి చిల్లర వ్యాపారాన్ని కూడా ప్రభుత్వాయత్తం చేస్తారన్నంత అనుమానం ప్రజలలో కలుగుతున్నది. పరిస్థితి ఇదిగైనప్పుడు ఆర్థిక వ్యవస్థలో పని చేస్తున్న ఈ రెండు రంగాల భూమికలను గురించి స్పష్టమైన ఆలోచనలు లేకపోయినట్లయితే తటస్థం కాగల ఇబ్బందులు ఏమిటో, దేశంలో ఇటీవలి పరిస్థితులను కొంచెం పరిశీలించగలిగితే తెలుస్తుంది ఉత్పత్తి దెబ్బతినడము మొదలైన అనేక పరిణామాలు సంభవిస్తాయి. అందుకు దేశంలో ధరల స్థాయి పెరగడాన్ని ఒక ఉదాహరణగా చూపించవచ్చు.

కాబట్టి దేశంయొక్క, జాతియొక్క ఆర్థిక అభ్యున్నతిని కోరుతున్న ప్రభుత్వమే ఈ వ్యవహారంలో తన విధానాన్ను స్పష్టంగా వివరించవలసిన విశదంగా ఉండేట్లు చూచుకోవలసిన అవసరం ఉంది.

ప్రజలే ఏమో నిర్ణయాలు చేశారని, వానిని అమలు ఎవరూ ఆపలేరని మొదలైన పద్ధతి మాటలుగూడా వినిపిస్తున్నాయి. నిజమే ప్రజలే అన్ని నిర్ణయాలు చేసుకొంటే, ఆ ప్రజలలోనే వేరు మాటలు వినిపించడం ఎట్లా సంభవమో తెలియకుండా ఉంది. పైగా ఆర్థిక అభివృద్ధి సాధన విషయంలో ఇటువంటి వాదం ఎంతవరకు ఉపయోగపడుతుందో తెలియదు. పూర్వమేకాదు, ఇప్పుడు గూడా ఈ రకమైన వాదం కమ్యూనిస్టుల "గుత్తఆస్తి"గా ఉంటున్నది ఆ రకమైన వాద విస్తరణతో జరుగుతున్న ఆలోచనలలోని విప్రతిపత్తులు కిప్పుడిప్పుడే. దేశంలో బుక్రమ ఆర్థిక పద్ధతిని ఆమోదించినప్పుడు దాని యొక్క స్వరూపాన్ని ఖచ్చితంగా నిర్ణయించుకొని అందులో ఎవరి భూమిక ఏమిటో తెల్సుకొని, ఆ ప్రకారం పని చేయని పక్షంలో, అప్పుడు అభివృద్ధి వ్యవహారం గూడా ఇప్పుడు దేశంలో తెగ ఊపిబడుతున్న రోషలిజంలాగా అనిర్వదనీయంగా తయారై ఊరుకొంటుంది.

అందుకు ఇటువంటి వ్యవహారాలలో విశద పద్ధతి అవసరం అనిపిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వరంగం విస్తరణమే సోషలిజం అన్నంత ధోరణిలో ఆలోచనలు, పనులు ప్రచారాదికాలు జరిగిపోతున్నప్పుడు ప్రభుత్వరంగం కూడా తాను ఎంతవరకు ఈ అన్ని పనులను విభాగించుకోగలదో ఆలోచించుకొనవలసిన అవసరం ఉంది ముందుకీలకపరిశ్రమలు, తర్వాత అనేక రకాలైన ఇతర పరిశ్రమలు గూడా ప్రభుత్వరంగంలో ఏర్పడుతున్నాయి. క్రమంగా ప్రభుత్వరంగం వ్యాపారంలోనికి గూడా విస్తరిస్తున్నది. అధికారంలో ఉన్న పార్టీవారు దేశంలో కొన్ని రకాల టోకు వ్యాపారాన్ని కూడా ప్రభుత్వరంగంలోనికి తీసుకురావాలని తీర్మానించి ఉన్నారు. ఆఖరికి చిల్లర వ్యాపారాన్ని కూడా ప్రభుత్వాయత్తం చేస్తారన్నంత అనుమానం ప్రజలలో కలుగుతున్నది. పరిస్థితి ఇదిగైనప్పుడు ఆర్థిక వ్యవస్థలో పని చేస్తున్న ఈ రెండు రంగాల భూమికలను గురించి స్పష్టమైన ఆలోచనలు లేకపోయినట్లయితే తటస్థం

ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్లదురంతాలు

1968 ఆఖరులోను, 1969 లోను నక్సలైట్ కమ్యూనిస్టులు, టి. నాగిరెడ్డి వర్గానికి చెందిన విప్లవ కమ్యూనిస్టులు సాగించిన పాశవికమైన హత్యలు, దోపిడీలు శ్రీకాకుళం, వరంగల్, ఖమ్మం జిల్లాలలో అన్ని వర్గాల ప్రజలను దిగ్భ్రాంతుల్ని చేసి సాయుధ విప్లవం తీసుకురావడమనే పేరుతో రాష్ట్రంలోని గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో వారు సాగించిన పాశవిక చర్యల పట్ల ప్రజలలో విస్తృతంగా క్రోధాన్ని, జుగుప్సను కలగజేశాయి.

1969 లోని ఈ నక్సలైట్ ఉగ్రవాదులు కేవలం శ్రీకాకుళం జిల్లాలో 23 హత్యలు 40 దోపిడీలు చేశారు. వారు వరంగల్ జిల్లాలో 28 దోపిడీలు, ఆరు హత్యలు, ఖమ్మంజిల్లాలో 20 దోపిడీలు, 3 హత్యలు, కరీంనగర్ జిల్లాలో 3 దోపిడీలు, ఒక హత్య, నల్గొండ జిల్లాలో 2 దోపిడీలు, గుంటూరు జిల్లాలో 3 దోపిడీలు రెండు హత్యలు, విశాఖజిల్లాలో 1 దోపిడీ ఒక హత్య చేశారు.

పైన పేర్కొన్న దోపిడీలలో వారు ఆరు లక్షల రూపాయల విలువైన ఆస్తులు దోచుకున్నారు. నక్సలైట్ ఉగ్రవాదులు 81 సందర్భాలలో పోలీసులపై దాడి జరిపి కాల్పులు జరిపారు. గడచిన ఏడాది వారిపద్ద నుంచి 350 తుపాకులు వంటి మారణాయుధాలను పోలీసులు స్వాధీనపర్చు కోవడాన్నిబట్టి పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

శ్రీకాకుళం తదితర జిల్లాల్లో నక్సలైట్ ఉగ్రవాదులు సాగించిన కొన్ని పాశవిక చర్యలు ఈ క్రింద పొందుపర్చబడ్డాయి:

భావనాపురంలో నక్సలైట్లు మనిషిని చంపి తల వ్రేలాడదీసిన దృశ్యం

బోరివంకలో రెండు హత్యలు

1969 మే నెల 19 వ తేదీ రాత్రి తుపాకులు, ఈటెలు, నాటుబాంబులతో దాదాపు వందమంది నక్సలైట్లు శ్రీకాకుళం జిల్లా కొత్తూ ప్రాంతంలో గల బోరివంక గ్రామంలో కృష్ణమూర్తి శర్మ అనే వ్యక్తి యింటి పై దాడి చేశారు.

నక్సలైట్లు ఆ ప్రాంతంలో గల ప్రజలను చెదరగొట్టడానికి నాటు బాంబులు విసిరి, గాలిలో కాల్పులు జరిపి, ఆ తర్వాత కృష్ణమూర్తి శర్మ యింట్లో ప్రవేశించారు. ఇంట్లో వున్న ఆడవారిని కొట్టి, కృష్ణ మూర్తి శర్మను ఆయనసోదరుడు వెంకటేశం శర్మను కాల్చి చంపారు. పెద్ద పరిమాణంలో ఆహార ధాన్యాలను, లోహాన్ని, బంగారు ఆభరణాలను వారు ఎత్తుకు పోయారు. మొత్తం అస్తి విలువ లక్ష రూపాయలు వుంటుంది.

నక్సలైట్లు ఆ యింటిని విడిచి వెళ్లేముందు పర్నిచరుకు నిప్పు పెట్టి, యింట్లో గల దేవతలు, జాతీయ నాయకుల పటాలను ధ్వంసం చేశారు. ఈకటువు పోటోలో హత్య చేయబడిన సోదరులిద్దరి మృతదేహాలను చూడవచ్చు.

ఈ హత్యల అనంతరం, శ్రీకాకుళంజిల్లాలోని ఉద్దానం ప్రాంతం నక్సలైట్ల పాశవిక చర్యలను ప్రతిమటించడానికి ఒక్కటిగా నిలిచింది.

లోహరిజోలలో బందిపోటు

1969 మే 26 వ తేదీ రాత్రి దాదాపు ఆరు వందలమంది నక్సలైట్లు శ్రీకాకుళం జిల్లాలోని లోహరిజోల గ్రామం పై దాడి జరిపి, ఆంగూరు ఇందువదన నాయుడు అన్న రైతును హత్య చేసి, 10 యిళ్లను దోచారు.

పొలంలో శ్రమించి వచ్చిన ఇందువదన నాయుడు తన యింటి పై అంతస్తులో ఒక్కడు మరిచి నిద్ర పోయాడంగా, నక్సలైట్లు పడకగదిని ప్రవేశించి, మెట్లమీదనుంచి క్రిందికి తోసి, బుకువచ్చి, ఆయన భార్య మనుష్యాన్ కర్రలు, కత్తులతో ఆయన పై దాడి చేశారు

అంతటితో సంతృప్తి చెందక వారు ఆయన కుత్తుకను ఖండించి, మృతుని భార్యపద్దనుంచి ఆమె వగలను, ఆమె చేతిలో వున్న బిడ్డ మెడలోని లాకెట్ గొలుసును బలవంతంగా తీసుకున్నారు. నక్సలైట్లలో ఒక వ్యక్తి ఇందువదన నాయుడు రక్తంలో అరచేయి ముంచి గోడ పై అయిదు చోట్ల అరచేతి ముద్రలు వేసి హహ నినాదాలు వ్రాశాడు. నక్సలైట్లు ఆ యింటిని దోచి 12699 రూపాయల విలువైన బంగారుఆభరణాలు, అపరధనాలు, వస్త్రాలు మొదలైనవి ఎత్తుకుపోయారు ఆ తర్వాత వారు అదే గ్రామంలోని మరో 10 యిండ్ల మీద దాడి చేసి, 34801 రూపాయల విలువైన సొమ్మును ఎత్తుకు పోయారు.

అక్కుపల్లిలో హత్య

1969 జూన్ 20 వ తేదీ రాత్రి పాయుధులైన 80 మంది నక్సలైట్లు వారిలో మహిళలు కూడా వున్నారు, శ్రీకాకుళం జిల్లా కొత్తూ ప్రాంతంలో గల అక్కుపల్లి పై దాడి జరిపి, భూచంద్రరావు అనే వ్యక్తి యింటిని చుట్టుముట్టి తోక్యం చెయకుంటే తీవ్ర పరిణామాలు సంభవించగలవని గ్రామస్థులను హెచ్చరించారు.

భూచంద్రరావు, ఆయన భార్య, అత్తగారు ఆ సమయాన యింట్లో నిద్రపోతున్నారు. నక్సలైట్లలో కొందరు యింటి తలుపు తట్టారు. భూచంద్రరావు తల్లి వచ్చి తలుపు తీయగా, నక్సలైట్లు ఆమెను తాడుతో కిటికీ ఊచలకు కట్టి, ఆమె వంటి పై గల ఆభరణాలను తీసుకున్నారు.

క్రింద జరుగుతున్న అల్లరికి నిద్రలుకున్న భూచంద్రరావు భార్య పై అంతస్థునుంచి క్రిందికి దిగి రాగా, నక్సలైట్లు పాశవికంగా ఆమెను కొట్టి, తాడుతో నోట కుక్కి చేశారు. నక్సలైట్లు ఇనుపపెట్టె తెరవలేపిందిగా భూచంద్రరావును బలవంతం చేశారు, ఆయన పెట్టె తెరుస్తుండగా ఈటెతో పాశవికంగా పొడిచి చంపారు

నక్సలైట్లు ఆ యింటిని దోచుకుని పెట్టెలు వగలక్కొట్టి, బంగారు ఆభరణాలు వెండి వస్తువులు, వస్త్రాలు, యితర వస్తువులను ఎత్తుకు పోయారు. అంతటితో సంతృప్తి చెందక వారు ఒకరి తర్వాత ఒకరుగా భూచంద్రరావు ఛాతిపై పొడిచి, చేతుల పై కత్తులతో పొడిచి, గొడ్డలితో తలనరికి చేశారు. ఆ తర్వాత నక్సలైట్లలో ఒకడు మృతుని రక్తంలో చేయి ముంచి, గోడం పై చేతి ముద్రలు వేశాడు. కమ్యూనిస్టు చిహ్నమైన సుత్తి కొడవలి గుర్తు కూడా రక్తంలో చిత్రించబడింది.

కోనాకలో హత్య

శ్రీకాకుళం జిల్లా కోసలోని కిండల నడుమ కోనాక అనే ప్రశాంతమైన గ్రామం వున్నది. ఆ గ్రామంలో కృపసింధు పాయంతరావు అనే వ్యక్తి లుంగ్రరు ముగ్గురు సేవకులతోడ్పాటుతో తన భూములను చూసుకొంటున్నాడు. పొలం నడుమ ఏకాకిగా వున్న యింట్లో ఆయన 1969 జూలై 1వ తేదీ రాత్రి తన ఎంటుమీద పిస్తోలుతోడుక్ నిద్రపోతున్నాడు. సుమారు 30 మంది నక్సలైట్లు ఆ యింటిని చుట్టుముట్టారు. తుపాకులు చూపి వంట మనిషిని, పశేరును భయపెట్టి, ముందు ద్వారం గుండా యింట్లోకి వెళ్లడానికి చేసిన ప్రయత్నం విఫలం కాగా పై కప్పును ఎగబ్రాశారు.

ఇంట్లోకి ప్రవేశించిన అనంతరం, వారు నిద్రపోతున్న పాయంతరావుపై మూడు పార్లు కాల్పులు జరిపి, ఆయనను చంపి వేశారు. వంటరిగా పడుకుని నిద్ర పోతున్న రైతు పై రాక్షసంగా జరిగిన ఈ దాడి ప్రజలకు దిగ్భ్రాంతినికలుగ జేసి, నక్సలైట్ల పట్ల, వారి సిద్ధాంతాల పట్ల ప్రజలలో విస్తృతంగా క్రోధాన్ని, జుగుప్పను కలుగజేసింది.

డేగల పోతారులో హత్య

డేగల పోతారులోనివెందిన ప్రతాపచంద్రపధి విశేషంగా గౌరవాభిమానాలు చూరగొన్న వ్యక్తి. ఆయన మామూలుగా ఒరిస్సాలోని వర్లా కిమిడిలో వుంటూ వుంటారు. పొంచనుల కోసం ఆయన అప్పుడప్పుడు స్వగ్రామానికి వచ్చేవారు.

1969 జూలై 18 వ తేదీన పొలం పనులు చూసుకోవడం కోసం ఆయన డేగలపోతారులో వుండి పోయారు. ఆ రాత్రి నక్సలైట్లు ఆయన యింట్లో ప్రవేశించి, ఆయన పశేళ్లిద్దరి కాళ్లు, చేతులు కట్టివేసి, నోట్లో గుడ్డలు కుక్కి, కళ్లకు గంతలు కట్టారు.

ప్రతాపచంద్రపధినుంచి తాళం చెవులు తీసుకొన్న అనంతరం వారు ఆయనను కత్తితో పొడిచి చంపేసి, తలకాయ కత్తిరించి తలుపుదగ్గర గల దూలానికి వేలాడగట్టారు. ఆ తర్వాత వెయ్యి రూపాయల విలువైన వస్తువులు దోచుకుని పారిపోయారు.

మంచివాడు, దయాళువుగా ఆంధ్రప్రదేశ్‌లోను, ఒరిస్సాలోను కూడా గౌరవించబడిన ఆయనను అంతటి దారుణంగా హత్య చేయడం ప్రజలకు ఎంతో క్లేశాన్ని కలిగించింది.

ముట్టీడులో హత్య

పాలకొండ ఏజెన్సీకొండల దిగువన గల ముట్టీడు అందమైన గ్రామం. కొండలకు నమారాంతరంగా నాగావళి నదినుంచి గల కాలువ నీటితో ఈ గ్రామంలో వరి సాగు జరుగుతుంది.

1969 జూలై 21 వ తేదీన సంపన్నమైన ఈ గ్రామం ప్రశాంతతను భగ్నం చేస్తూ దాదాపు 4 వందలమంది నక్సలైట్లు అంతికొండ కొండలనుంచి దిగి వచ్చి, గ్రామస్థులను భయపెట్టడానికి నాటుబాంబులు ప్రేల్చారు.

ఆ తర్వాత వారు నేతల అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి యింట్లోకి బలవంతంగా ప్రవేశించారు. ఆ సమయంలో ఆయన కుమారుడు బావాజీనాయుడు, ఆ యింటి ఆరుగు పై అమాయకంగా నిద్ర పోతున్నాడు. అతని యిద్దరు సోదరులు, కుటుంబంలోని స్త్రీ సభ్యులు యింట్లో నిద్ర పోతున్నారు.

నక్సలైట్లు తుపాకి చూపి బావాజీ నాయుడును లేపగొట్టి, యింట్లోకి గొడుకు పెళ్లి చేయించి ఇనుపపెట్టె తెరిపించారు. నక్సలైట్లు పెట్టెలోని వగలను, డబ్బును తీసుకని, బావాజీనాయుడును అతని యిద్దరు సోదరుల పదక్షణమున కత్తితో పొడిచి, కొడ్డలితో నరికి చంపేశారు. నక్సలైట్లు యింట్లోని ఆడవారి దాలిబొట్లను కూడా విడిచిపెట్టలేదు.

అసహ్యం పుట్టించే ఈ హత్యతో కోపోద్రిక్తులైన పాలకొండ తాలూకా గ్రామీణులు, ప్రతిఘటన దళాలుగా రూపొంది, నక్సలైట్లు యింటింటి అత్యాచారాలు కొనసాగించడాన్ని అసాధ్యం చేసేశారు.

బంజర యువరాజపురంలో హత్య

ఒరిస్సా సరిహద్దులోని మహేంద్రగిరి కొండల పాదభాగాన సమారు రెండు దశాబ్దాలుగల గ్రామం బంజర యువరాజపురం. 1969 నవంబర్ తేదీ రాత్రి సోంపేట (శ్రీకాకుళం జిల్లా) ప్రాంతానికి చెందిన నక్సలైట్లు తాపాదగణపతి, పంచాది నిర్మల అనే వారి నాయకత్వం క్రింద ఆ గ్రామం పై దాడి జరిపి, అప్పన్న అనే రైతును కత్తితో పొడిచి చంపివేశారు. ఆ తర్వాత ఆతని తల కత్తరించి ఇంటిముందున్న వరండాలో వేలాడదీశారు. గోడల పై రక్తంతో నినాదాలు వ్రాసి, 40 వేల రూపాయల వస్తువులు ఎత్తుకు పారిపోయారు.

భావనాపురంలో హత్య

ఈ సంవత్సరం జనవరి 18 వ తేదీ రాత్రి ఎనిమిది ఎంబది నక్సలైట్లు భావనాపురంలో వుండిన ఊన సరయ్య యింటిపై దాడి జరిపి, కత్తితో పొడిచి చంపారు. ఆయన తలకాయ కత్తిరించి, యింటిముందు పడవేదురు బొంగు పాతి, ఆ తలను దానికి వేలాడకట్టారు. కేవలం 5 వందల రూపాయల విలువైన వస్తువుల కోసం వారి దారుణానికి పడిగట్టారు.

తల తొలించబడిన వెదురు బొంగును పోలీసులు జాగ్రత్తగా తొలంగించే వరకు చనిపోవడానికి గా సు నక్సలైట్లు ఆ వెదురుబొంగునమీపానబాంబుపాతిపెట్టారు.

పెరూరు పోలీసు స్టేషన్ పై దాడి

1969 మే నెల 12 వ తేదీ రాత్రి ఉగ్రవాదులు (నాగిరెడ్డివర్గం) పేరూరు ఖమ్మం జిల్లా లో పోలీసు స్టేషన్‌కు పనుకగల సబ్ ఇన్‌స్పెక్టర్ యింటి పై దాడి జరిపి యింటి ముందు నిద్రపోతున్న వారిపై కాల్పులు జరిపారు. సబ్ ఇన్‌స్పెక్టర్‌ను, హెడ్‌కాన్స్టేబుల్‌ను వంచడం కోసమే వారి దాడి చేశారు. కానివారు ఊళ్లో శెలవుదున, అమాయకంగా అక్కడ నిద్ర పోతున్న యిద్దరు వ్యక్తులు చనిపోయారు.

ఖిల్లాంగూరు హత్య

1969 సెప్టెంబర్ 13 వ తేదీ రాత్రి ఉగ్రవాదులు వరంగల్ జిల్లా ధర్మారావుపేటలో గ్రామ రక్షక స్వచ్ఛందదళం కార్యదర్శి పై దాడి జరిపారు. దానితోబాటుగా స్కూలు భవనం పై కాల్పులు జరిపారు. లాంతరు తీసుకుని బయటికి వచ్చిన హెడ్‌గార్డును వారు తుపాకితో కాల్చి చంపారు. పోలీసులు తిరిగి కాల్పులు జరపగా ఉగ్రవాదులు పారిపోయారు.

మూలుగు తాలూకాలో హత్యలు

1969 అక్టోబరు 28 వ తేదీ రాత్రి ఉగ్రవాదులు ములుగోవిందరావుపేట (వరంగల్ జిల్లా) పోలీసు పటేల్ రామారావు యింటి పై దాడి చేసి, తుపాకితో కాల్చి చంపారు. ఆ తర్వాత ఆ ముగురు పొరుగునవున్న గ్రామం వెళ్లి, స్థానిక పర్యటకుడైన సుభాస్ సేట్ యింటి పై దాడి చేశారు. సుభాస్ సేట్ పై కాల్పులుజరపి ఆయన యింటిపై దోపిడీ ఆయనను తీవ్రంగా గాయపర్చారు. ఆ తర్వాత ఆయన మరణించారు.

మహదేవపురం ప్రాంతంలో పోలీసు పటేల్ హత్య

1969 డిసెంబర్ 28 వ తేదీనతుపాకులు ధరించిన ఉగ్రవాదులు వంకెన గ్రామం (కరీంనగర్ జిల్లా) పోలీసు పటేల్ అబ్బాస్ బండిలో వెడుతుండగా ఆయనను ఎత్తుకొని పోయారు. 1969 డిసెంబర్ 30 వ తేదీన ఆయన మృత దేహం ఆ సమీపాన గల కాల్వలో కత్తిపోట్లతో కనిపించింది.

నక్సలైట్లు, ఉగ్రవాదులు శాంతిభద్రతలకు సంబంధించి సృష్టించిన పరిస్థితి పోలీసు శాఖ తీవ్ర చర్యల వల్ల మెరుగుపడుతున్నది. నక్సలైట్లు, ఉగ్రవాదులలో ముఖ్యులైన వారిని అరెస్టు చేయడం తో పరిస్థితి యింకా మెరుగు పడింది.

శ్రీకాకుళం ప్రాంతంలో పెద్ద సంఖ్యలో గిరిజనులు నక్సలైట్లకు విముఖులైనారు.

ప్రైవేట్, ప్రభుత్వ రంగాల మధ్య ఎలాంటి స్పర్థలేదు

ప్రధాని స్పష్టీకరణ: రాజస్థాన్‌లో ఎరువుల కర్మాగారానికి ప్రారంభోత్సవం

కోట, ఫిబ్రవరి 10: రు 30 కోట్ల ఖర్చుతో శ్రీ రామ్ కెమికల్ ఇండస్ట్రీస్‌సంస్థ ఇక్కడ నిర్మించిన రసాయనిక ఎరువుల కర్మాగారానికి (నత్రజని ఆధారంగా పని చేసేది) ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

దేశం పునర్నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నదని, దానికి తగిన మార్గదర్శకత్వం ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థ అవసరమని శ్రీమతి గాంధి అన్నారు.

మా నాన్నగారు చాలా కలలుకంటూ ఉండేవారు. దేశంలో పరిశ్రమలను అభివృద్ధి పరచడం వాటిలో ఒకటి. ఆ కలలు ఇప్పుడు నిజమవుతున్నాయి. అని కూడా ఆమె అన్నారు.

దేశం పురోగమిస్తున్నదనీ, ఎవరూ దానిని అడ్డగించ జాలరని ప్రధాన మంత్రి ప్రకటించారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో చాలా ఎరువుల ఫ్యాక్టరీలు వస్తున్నప్పటికీ, నాలుగవపంచవర్ష ప్రణాళికాంతానికి ఇంకా కొరత ఉంటుందని ప్రధానమంత్రి చెప్పారు.

పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వం ఆమోదించిన విధాన తీర్మానం పెక్కుప్రాంతాలను సమకూర్చిందని, అయితే వీటిలో పెక్కింటిని ప్రైవేట్ రంగం వినియోగించుకోలేదనీ శ్రీమతి గాంధి తెల్పారు. ప్రైవేట్, ప్రభుత్వ రంగాల మధ్య పోటీ లేదు. రెంటిలో ఏదీ మంచో దానికి పోని కలిగించేందుకు అనుమతించెదిలేదు. దేశ ప్రగతి ఏ ఒక్క వ్యక్తి మీదగాని, పార్టీ మీదగాని ఆధారపడిలేదు. యావజ్జాతికి దానితో సంబంధం ఉన్నది అని కూడా ఆమె అన్నారు.

రెండు జపాన్ సంస్థలు మిట్ సుబిషి హెవీ ఇండస్ట్రీస్, టోయోడా కర్ట్రక్షన్ కంపెనీ - ఈస్ట్యాక్టరీ నిర్మాణానికి సాంకేతిక సహకారం అందించ చేశాయి. మిట్ సుబిషి సంస్థ దీనికి కావలసిన యంత్రాలను సమకూర్చింది. ఈ ఫ్యాక్టరీ పాలసరి 2 లక్షల 40 వేలటన్నుల యూరియా ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల రు 18 కోట్ల విలువ చేసే విదేశ ద్రవ్యం ఆదా అవుతుంది.

కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం శాఖ మంత్రి డా. త్రిగుణసేన్, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, భారత దేశంలోని జపాన్ రాయబారి, పలువురు ఇతర ప్రముఖులు ప్రారంభోత్సవ సభకు హాజరయ్యారు.

రాణా ప్రతాప్ సాగర్ అంకితం

ఇక్కడకు 30 మైళ్ల దూరంలో రవత్ పటాపట్టణ వద్ద నిర్మాణం అయిన ఒక కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి రాణా ప్రతాప్‌సాగర్‌ను లాంచన ప్రాయంగా దేశానికి అంకితం చేశారు.

చంబల్‌లోయ అభివృద్ధిపథకం రెండవ దశలో నిర్మించిన రాణాప్రతాప్‌సాగర్ రాజస్థాన్‌లో ఉన్నది. మొదటి దశలో నిర్మించిన గాంధిసాగర్ మధ్యప్రదేశ్‌లో ఉన్నది. మూడవ దశలో నిర్మించబడిన జవహర్‌సాగర్ డాం ఇంకా పూర్తి కాలేదు. దీనిని రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉమ్మడిగా నిర్మిస్తున్నాయి.

ప్రధానమంత్రి ఈ సందర్భంలో నిర్వహించిన సభలో ప్రసంగిస్తూ, దేశంలో చాలా కృషి జరుగుతున్నదనీ, అయితే ఇంకా చాలా పనులు మరింత శీఘ్రంగా జరగవలసి ఉన్నదనీ అన్నారు.

గుప్తా ప్రభుత్వం పోయినా బి.కె.డి.ప్రతిపక్షంగా సేఉంటుంది

చరణ్ సింగ్ ప్రకటన: జగీవన్‌రామ్‌ను కలుసుకొనడానికి నిరాకరణ

లక్నో, ఫిబ్రవరి 10: ఉత్తరప్రదేశ్ లో ఇప్పుడు ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం పడిపోయినప్పటికీ, భారతీయ క్రాంతిదళ్ ప్రతిపక్షంలోనే ఉంటుందని భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్, కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్ రామ్‌కు తెలియజేశారు.

అయితే గుప్తా ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడంలో భారతీయ క్రాంతిదళ్ చొరవ తీసుకుంటుందని శ్రీ చరణ్‌సింగ్ శ్రీ జగ్‌జీవన్‌రాంకు సన్నపాయం లేఖ పంపిన ఒకలేఖలో తెలియజేశారు.

ఏది ఎలా ఉన్నా రాష్ట్రంలో మధ్యంతర రాష్ట్రపతి పాలనను మధ్యంతర ఎన్నికలను తమ పార్టీ వ్యతిరేకిస్తున్నదని శ్రీ చరణ్ సింగ్ వివరించారు.

ఏ పార్టీ అయినా అలాంటి పరిస్థితిని సృష్టించినట్లయితే రాష్ట్రానికి నిర్వచిత్వము, సుస్థిరము, సమర్థవంతమైనయిన్ పరిపాలనను సమకూర్చడంలో ఆసక్తి గల ఏ ఇతర పార్టీతోనైనా కలసి బి. కె. డి. మిశ్రమ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయగలదని ఆయన అన్నారు.

ప్రభుత్వ భవనంలో తమను కలుసుకోవలసిందిగా కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రాం పంపిన ఆహ్వానాన్ని అంగీకరించడానికి శ్రీ చరణ్‌సింగ్ లేఖలో నిరాకరించారు కూడాను.

ఈ సందర్భంలో అవిశ్వాస తీర్మానం తమ ఉద్దేశం కాదని, రాష్ట్ర రాజకీయ పరిస్థితిని గూర్చి చర్చించడానికి తాము ఉభయులు కలుసుకోవడం శ్రీ జగ్‌జీవన్‌రాం కాలాన్ని వృధా చేసినట్లుకాగలదని చరణ్‌సింగ్ పేర్కొన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రాంకు ఈ లేఖఅందిన కిద్దే సేపు అనంతరం శ్రీయుతులు బేనీసింగ్, జగదీశ్‌నరేన్ అగర్వాల్, జగన్‌ప్రసాద్ రవతే, శ్రీ చరణ్‌సింగ్ ఇంటికి వెళ్లి, కొత్త కాంగ్రెసు అధ్యక్షుణ్ణి కలుసుకోవలసిందిగా ఆయనకు నచ్చచెప్పడానికి ప్రయత్నించారు. అయితే అందుకు శ్రీ చరణ్‌సింగ్ అంగీకరించలేదు. అనంతరం శ్రీ జగ్‌జీవన్‌రాం రైలులో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

రాష్ట్రంలో రెండవసారి రాష్ట్రపతి పాలన విధించడం గూర్చి, లేదా మధ్యంతర ఎన్నికలను గూర్చి బి. కె. డి. అధ్యక్షుడు గుప్తగార్‌కు తెలియజేయలేదులకై, శ్రీ చరణ్ సింగ్, శ్రీ జగ్‌జీవన్‌రాంకు తాము పంపిన లేఖ నకలును గవర్నర్ డా. బి. గోపాలరెడ్డికి కూడా పంపారు.

నక్సలైట్లు బోరివంకలో జరిపిన జంట ఖూనీలు

* దినఫలం *

నూతన వ్యవహారాలకు : ఫిబ్రవరి 11 బుధవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 12 గురువారం రాత్రి గం. 9.28 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు : ఫిబ్రవరి 11 బుధవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. మృత్యుయోగం మంచిదికాదు. 12 గురువారం రా

శాసనసభ్యునుంచి ప్రతిపక్షాల వాకౌట్

(1వ పేజీ తరువాయి

అనులు కావడానికి వీలుగా కొన్ని అదనపు ఏర్పాట్లతో 1958 నేర నిరోధక చట్టం పద్ధతులోనే రాష్ట్ర శాసనం తీసుకురావాలని నిశ్చయించినట్లు ఈ బిల్లు ఉద్దేశాలలో పేర్కొన్నారు.

బిల్లు ప్రతిపాదనను ప్రతిపక్ష నాయకుడు శ్రీ నాగిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రతిపక్షాలు, వివరణ తెలుపుతూ పెరుగుతున్న ప్రజల మీద పాశవికంగా ఈ బిల్లు దెబ్బతీస్తుందన్నారు. ముఖ్యంగా ఈ చట్టంను పొడిగించరాదని నిర్ణయం తీసికొని, చట్టం రద్దు కావడానికి కేంద్రం అంగీకరించని పరిస్థితులలో ఈ బిల్లును తీసుకురావలసిన అవసరం లేదన్నారు. ప్రజలకు, ప్రతిపక్షాలకు సంతృప్తికరంగా ఈ బిల్లును ప్రతిపాదించడానికగల కారణాలను ప్రభుత్వం వివరించాలని కూడా ఆయన చెప్పారు.

రాజకీయ ప్రయోజనాలతో నేరనిరోధక చట్టాన్ని ప్రభుత్వం ఎప్పుడూ దుర్వినియోగం చేసిందని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. శాసనసభలో యితరులకు ప్రతిపాదించబడిన బిల్లులలో యిలాంటి నికృష్ట మయిన బిల్లు లేదన్నారు.

శ్రీయుతులు బి. నరసారెడ్డి మార్క్సిస్ట్, కె. గోవిందరావు, సి. కమ్యూనిస్ట్, బద్రి షఫీపీటి ఎస్. ఎస్. పి. శ్రీపతి బి. ఈశ్వరి బాయి (రిప. డాక్టరు టి.వి.ఎస్. చలపతి రావు కాం, పి. వి. కె. రావు యిండి, పి. మాధవరావు జ. పం. లూ బిల్లు ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకించారు.

శ్రీ బి. నిరంజనరావు జనకాంగ్రెస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో నక్సలైట్ ఉద్యమం క్షీణిస్తున్నదని ప్రభుత్వం చెప్పిన ప్రకటన దృష్ట్యా లూ బిల్లు అవసరాన్ని సమర్థించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

పి.టి.ఐ. వార్తా సంస్థ ఇంకా ఇలా తెలియచేస్తోంది:

పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ సభ్యులు పి. నరసింహారెడ్డి ప్రతిపక్ష సభ్యులంతా సభ నుంచి వాకవుట్ చేశారు.

వాకవుట్ చేస్తూ 'పి.డి.ఆర్డినెన్సు రాబందు పి.డి.ఆర్డినెన్స్ డౌన్ డౌన్' అని పలువురు సభ్యులు నినాదాలు చేశారు.

బిల్లును ప్రతిపాదించడానికి హోంమంత్రి నిలబడగానే, ప్రతిపక్ష నాయకుడు, పలువురు సభ్యులు బిల్లుపట్ల తమ వ్యతిరేకతను వ్యక్తం చేయడానికి ఎక్కసారిగా లేచి నిలబడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా తెలంగాణా ఆందోళన సమయంలోను, నక్సలైట్ కార్యకలాపాల సమయంలోను నేర నిరోధక చట్టాన్ని దుర్వినియోగపరచిందని పలువురు సభ్యులు అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతి రావు మాట్లాడుతూ, రాజకీయ ఉద్దేశాలతోనే లూ బిల్లును తెస్తారని ప్రభుత్వం పొరబడుతున్నదన్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న మాట్లాడుతూ, కేంద్రమే లూ శాసనం రద్దుకావడానికి అంగీకరించినప్పుడు లూ శాసనం అవసరాన్ని గురించి వివిధ పార్టీల నాయకులతో సంప్రతించాలన్న తమ మాట మన్నించలేదని, హోంమంత్రి అంగీకరించనందుకు తాను, తమ పార్టీ సభ్యులు వాకవుట్ చేస్తున్నామన్నారు.

ఆంధ్ర పీలుపు

శుభవార్త్రలు, శుభకలములు, పిల్లల శిరోవములో యే శుభకలములైనా ఎన్నాళ్ల నుంచి బాధపడుతున్న మొండి వ్యాధులు చికిత్సకు వాడిన్రవి ఇబ్బందులు, పూర్వజన్మకర్మ ప్రధానమైన దుర్యోగాలలో కరెక్టు డా. C.S. రాజుగారు ఫిబ్రవరి నెల ఈక్రింది సెంటర్లలో పని చేయుదురు. సంప్రదింపుండి: 12వ తేది : తిరుపతి: బాలాజీలాడ్జి — 13వ తేది: వెల్లూరు: హోటల్ అప్పుపూర్ణ — 14వ తేది : గుంటూరు : ఉషా శ్రీ కృష్ణ భవన్ లాడ్జి, స్టేషన్ రోడ్ —15వ తేది: ఏలూరు: వసంత మహల్ లాడ్జి—16వ తేది : రాజమండ్రి: శాంతివిహార్ లాడ్జి 17వ తేది : కాకినాడ , మాడరన్ కేఫ్ వద్ద గాంధీస్ట్రీట్ — 18వ తేది: విశాఖపట్నం: లోజాలాండుహోటల్ మెయిన్ రోడ్— 19వ తేది : విజయవాడ: దుర్గాభవన్, (బస్టాండు వద్ద) — 20వ తేది: బెజ్వాడ: హోటల్ నటరాజ— 22వ తేది : కర్నూలు: శాంతి (కోట) వేరుతారు. ఉదయం 9 గం. నుండి 12గం. వరకు, సాయంకాలము 3 గం. నుండి రాత్రి 7 గంటల వరకు సంప్రదింపవచ్చును.

N.B. ఈ నెల అంతా హైదరాబాదులో డా. N.S. రావు గారి నివాసంలో లభించును. ఆయుర్వేద, హోమియో వైద్యులు అన్ని జిల్లాలలో కావలెను. ఎఫిషియన్సీని బట్టి జీతం ఇవ్వబడును. పై సెంటర్స్‌లో మా డాక్టరును కలవండి.

రా వూస్ ఫార్మాసిస్ట్సు,
H. O 6-2-961, హైదరాబాద్, హైదరాబాద్-4 ఫోన్: 38498
బ్రాంచి : కోటి, కర్నూలు.

—SWASDK

ఈజిప్టు విమాన ప్రమాదం

మ్యూనిచ్ వద్ద సంఘటన

మ్యూనిచ్, ఫిబ్రవరి 10 : నిన్న ఇక్కడ విమానాశ్రయం నుంచి బయలుదేరిన యునైటెడ్ ఆరబ్ ఎయిర్ లైన్స్ సంస్థకు చెందిన విమానం ఒకటి మ్యూనిచ్ శివార్లలో కూలిపోయింది.

కాని విమానంలో వున్న మొత్తం 14 మంది ప్రయాణికులు, 10 మంది విమాన సిబ్బంది ప్రాణనష్టం లేకుండా తప్పించుకున్నారని పోలీసులు తెలియజేశారు.

ఈ విమానం మ్యూనిచ్ నుంచి కైరోకు బయలుదేరింది.

విమానం కూలిపోవడానికిగల కారణాలు ఇంకా తెలియలేదు.

లాల్ బహదూర్ శాస్త్రి కేంద్రీయ విద్యాలయ స్నాతకోత్సవంలో
ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఫిబ్రవరి 7న స్నాతకోపన్యాసం చేశారు

రెండు కాంగ్రెసు పార్టీలపై పోరాటం

ప్రజాస్వామ్య ప్రతిపక్షాల తోడ్పాటుతో నిర్వహించటానికి మార్క్సిస్టుల కృషి

కలకత్తా, ఫిబ్రవరి 10 :

ఇరు కాంగ్రెసు పార్టీలు ప్రధానంగా బూర్జువాతత్వం, భూస్వామ్యతత్వం గల పార్టీలే కాబట్టి ప్రజాస్వామ్య ప్రతిపక్షాల సహకారంతో సమష్టి ప్రతిఘటన కార్యక్రమం రూపొందించటానికై కృషిచేయాలని మార్క్సిస్టు పార్టీ కేంద్రసంఘం తమ పార్టీ కార్యకర్తలను ఆదేశించింది.

ఈలక్ష్యసాధనకై మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజాస్వామ్య ప్రతిపక్షాల నాయకులను, కార్యకర్తలను కలుసుకుని వారి సహకారాన్ని పొందాలని పక్ష తీర్మానంలో కేంద్ర సంఘం ఆదేశించింది.

కేంద్ర సంఘం ఆమోదించిన తీర్మానాన్ని నిన్న పత్రికలకు విడుదల చేశారు.

సిండికేట్– స్వతంత్ర– జనసంఘ వర్గాలపై జరిపే పోరాటంలో సైతం దాదాపు అన్ని పార్టీలు ప్రస్తుతం యిరు కాంగ్రెస్‌పార్టీలలో దేనివో ఒకదానివి బలపరుస్తున్నాయి. అయితే జరిగిన విధానంగల మార్క్సిస్టు పార్టీ మాత్రం రెండు కాంగ్రెసు పార్టీల అనుసరిస్తున్న ఒకేమాస్తరు విధానాన్ని స్పష్టంగా చూడగలుగుతున్నది. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న రెండు కాంగ్రెసు పార్టీలపై పోరాటానికి మార్క్సిస్టుపార్టీ కృతనిశ్చయంతో వున్నది. దీనివలన ప్రజాస్వామ్య ప్రతిపక్షాలలో యిప్పుడున్న తికమక తొలగిపోతుంది అని ఆ తీర్మానంలో వివరించారు.

ఏకే విధానాలు గల పార్టీల సహకారాన్ని పొందాలని యిటీల కాంగ్రెసు చేసిన నిర్ణయంపై యీ తీర్మానంలో వ్యాఖ్యానిస్తూ సిండికేట్– జనసంఘ — స్వతంత్ర వర్గాన్నిగాని, లేదా బి. కె. డి, బంగ్లా కాంగ్రెసు, అకాలీదల్, డి. ఎం. కె., ముస్లిం లీగ్, సిద్ధాంత విద్రోహ మితవాది కమ్యూనిస్టుపార్టీ బలపరిచే ఇందిరాగాంధి వర్గాన్నిగాని బలపర్చటం వలన ప్రజాస్వామ్య ప్రతిపక్షాలు జయప్రదంగా తమ పోరాటాన్ని నడుపలేవు అని ఆ తీర్మానంలో మార్క్సిస్టు పార్టీ కేంద్ర సంఘం హెచ్చరించింది.

కార్మికవర్గ పోరాటాలను స్వతంత్రంగా నిర్వహించాలిగాని బూరు పాపార్టీల సహకారం గురించి కాదని ఇక్కడ విద్యార్థులు వ్యక్తం చేశారు.

మార్క్సిస్టు పార్టీలో తీవ్ర పరిస్థితి

సుందరయ్య వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 10 : తమ పార్టీలో దేశ వ్యాప్తంగా అత్యంత తీవ్రమైన పరిస్థితి ఏర్పడిందనీ, ఈ సవాల్‌ను ఎదుర్కొనడానికి ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించవలసి ఉన్నదని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య చెప్పారు.

ఇక్కడికి 20 మైళ్ల దూరంలో శ్యాంనగర్‌లో రాష్ట్ర పార్టీ స్థాయిలో ప్రతినిధుల సమావేశంలో శ్రీ సుందరయ్య నిన్న మాట్లాడుతూ, దేశంలోని రాజకీయపరిస్థితిని వివరించి, పార్టీ క్లిష్ట కర్తవ్యాన్ని గుర్తుచేశారు.

కేంద్రానికి ఇబ్బంది పరిస్థితి

(1 వ పేజీ తరువాయి

రేకంగా దరఖాస్తు చేసినవారు సవాలు చేసిన మునుపటి ఆర్డినెన్స్ చెల్లబాటును న్యాయమూర్తులు పరిశీలించలేదన్న విషయాన్ని గుర్తించుకొని ప్రభుత్వ న్యాయనిపుణులు కొత్త ఆర్డినెన్స్‌ను రూపొందించవలసి వుంటుంది.

చట్టం చెల్లదని ప్రకటిస్తున్నందున, ఆర్డినెన్స్ న్యాయబద్ధంగా జారీ అయినదా లేదా అన్న విషయాన్ని న్యాయమూర్తులు పరిశీలించడం లేదని ఎత్తిచూపి సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

దీర్ఘకాలికమైన రాజకీయ, ఆర్థిక ప్రభావం కలిగించే విధంగా, ప్రధానమైన ఏక సాంఘిక ఆర్థిక చట్టాన్ని సుప్రీం కోర్టు కొట్టివేయడం యిదే మొదటిసారి.

"జాతీయ విధానం, లక్ష్యాలను అనుగుణంగా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అవసరాలకు తోడ్పాటును పెంచగల పరిశీలించుకుగానువిస్తృతమైన డిపాజిట్లు కలిగిన ఈ 14 వాణిజ్య బ్యాంకులను ప్రభుత్వరంగానికి బదలాయిస్తున్నట్లు 1969 బ్యాంకింగ్ కంపెనీల (స్వాధీనం, నిర్వహణా బదలాయింపు) చట్టం పేర్కొని ఉన్నది.

కాంగ్రెస్ పార్టీలో అంతరంగిక పోరాటం తీవ్రస్థాయిలో వున్నప్పుడు ఈ జాతీయకరణ చట్టం చేయబడినప్పటికీ పార్లమెంటులో స్వతంత్రపార్టి మినహా అన్ని పార్టీలు దానిని బలపర్చివున్నాయి.

ఈ చట్టాన్ని చిన్న బ్యాంకులు, విదేశీ బ్యాంకులకు కూడా వర్తింపజేయాలని అప్పటి నుంచి కొత్త కాంగ్రెసులో చెప్పుకోదగ్గంత మంది, కొన్ని వామపక్షాలు కోరుతూ వచ్చాయి.

సమగ్రమయిన కొత్త చట్టం, ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో తప్పక ప్రవేశపెట్టబడుతుంది. దానికి ఉభయ సభల్లోనూ గట్టి మద్దతు లభించగలదని భావించబడుతున్నది.

సుప్రీంకోర్టు తీర్పువల్ల పరిస్థితిని అంతటినీ పూర్తిగా తిరగతోడవలసి వచ్చినప్పటికీ పార్లమెంటు సమావేశంలో ఈ తీర్పు ప్రభుత్వం వ్యతిరేక ప్రభావాన్ని చూపగల అవకాశం లేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల ఈ 14 జాతీయ బ్యాంకులను, జాతీయీకరణపూర్వపుపరిస్థితికి తిరుగుకురావలసివుంటుంది. సుప్రీం కోర్టు తీర్పు ఫలితంగా ఏర్పడే భావాన్ని సరిదిద్దవలసి ఉంటుంది.

ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రధాని నేటి రాత్రి ఢిల్లీ తిరిగిరావలసివుంది.

విధానానికి సంబంధించి అత్యున్నత స్థాయిలో నిర్ణయాలు జరగవలసి వున్నందున కొత్త ఆర్డినెన్స్ జారీచేయడానికి మరి కొన్ని రోజులు పట్టవచ్చు.

న్యాయ, బ్యాంకింగ్ శాఖల అధికారులు సుప్రీంకోర్టు తీర్పు లోటుపాటులను పరిశీలిస్తున్నారు.

ప్రజలందరినీ భారతీయం చేయాలి

శ్రీ మొరార్జీ సూచన

వారణాసి, ఫిబ్రవరి 10 : కన్నవర్గాలు పేర్కొన్నట్టు వైవిధ్యాలను వగ్గాలమే కాక దేశ ప్రజలలో విశ్వాసం, విధేయత అనునవగాహనాస్థాయిలో ఉన్న వారందరినీ కూడా భారతీయం చేయవలసిన అవ్యాకరణ గలదని మాజీ ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న ఇక్కడ అన్నారు.

అల్పసంఖ్యాక వర్గాలను భారతీయంచేయాలని సూచించే ముందు, మనం భారతీయం కాబడివామా ? లేదా ? అన్న విషయం ఆత్మపరీక్ష చేసుకోవాలని ఆయన అన్నారు.

పెజారిటీ వర్గంలో విధేయత, విశ్వాసం నింపేస్థాయిలో ఉన్నవారు చాలా మంది కలరని ఆయన చెప్పారు.

మన దేశంపట్ల మనం విశ్వసనీయులం కానిదే ప్రగతిని అభ్యుదయాన్ని సాధించలేమని ఆయన అన్నారు. ప్రజలు సౌహార్ద్ర భావంతో ప్రేమాదరాలతో వ్యవహరిస్తూ ద్వేషాన్ని విస్మరించి పని చేయడం దేశ ప్రగతికి చాలా అవసరమని ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు శ్రీ మొరార్జీ సమాధానమిస్తూ దేశప్రగతికిగాను కన్ని పరిస్థితులలో కోటుదారీ ద్రవ్యవిధానం అవసరమని, కాని కోటు బడ్జెట్‌ను రూపొందించే ముందు, పరులు పెరగకుండా జాగ్రత్త పడడం అవసరమనిఅన్నారు.

1970 ఫిబ్రవరినెల వేలం అమ్మకములు

తేది 29–1–70 గల ఆంధ్రపత్రికయందు davp 69/513 నెంబరులో ప్రకటింపబడిన 1970 ఫిబ్రవరి వేలం కార్యక్రమములో గారిజన్ ఇంజనీరు, పోర్టు సెయింట్ జార్జి, మద్రాసు–9 వారి ఆఫీసునందు తేది 12–2–1970 మ॥ 12 గంటలకు జరుపబడగలవని ప్రకటించిన వేలము అమ్మకములు ప్రస్తుతమునకు రద్దు చేయడమైనది. ఇతర వేలములన్నియు అయా తేదీలు, వేళల ప్రకారము జరుపబడును.

డైరెక్టర్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్స్,
శాస్త్రి భవన్, నెం. 35, హడాస్ రోడ్,
నుంగంబాకం, మద్రాసు – 6.

davp 69/541

చేపలు ప్రాణప్రదమైనవా? ఒక పేర ప్రార్థిస్తే, "గార్‌వారె నైలాన్ వలల నుండి మమ్మ రక్షించు" అనేదే వాటి ప్రార్థన.

గార్‌వారె నైలాన్ వలలో చిక్కుకున్న చేపలు, తప్పించుకుపోయే మార్గమే లేదు. గార్‌వారె నైలాన్ దారం అమిత పటుత్వం కలిగియుంటుంది. తెంచటం అసాధ్యం. ప్రతి నార దారాల కంటె అయిదారు రెట్లు ఎక్కువ మన్నిక కలిగియుంటుంది.

జెస్తవారికి, గార్‌వారె నైలాన్ వలలను శరచుగా మరమ్మతు చేసుకో వలసిన అవసరం ఉండదు. అర వెట్టడంకూడా త్వరితంగా, సులభంగా అవుతుంది. పట్టుబడి మరీమరీ ఆరికంగా ఉంటుంది. ఎందువల్లనంటే, ఈ వలలు సాగేగుణం, వెలుతురును పొచ్చుకు పోనిచ్చే గుణం కలిగి, తేలికగా ఉంటాయి.

గార్‌వారె—భారత దేశపు మొట్టమొదటి నైలాన్ దారం

GARWARE
గర్‌వారె

గార్‌వారె నైలాన్స్ ప్రైవేట్ లి.

టాపాటి చేంబర్స్, ఫాండర్స్ స్ట్రీట్, బొంబాయి-7.

"దైవప్రార్థనకు ఉపక్రమించు
గార్‌వారె
తప్పించుకునే
గత్యంతరం శూన్యం"

FRATIBHA 70-1 TEL

ఆంధ్రఫిషర్ మెన్, సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,
నెం. 286, సత్యనారాయణపురం, విజయవాడ-3.

హైవే డ్రైవర్ ఎక్కువ బరువును తోలగలడు

డన్‌లప్ హైవే టైరులను వాడితే ప్రతి ట్రిప్పుకు మీరు ఎక్కువ లాభం సంపాదించవచ్చు. ఈ టైరులకు అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ వున్నందున అవి ఎక్కువ బరువును మోయగలవు కనుక ఎక్కువ లాభాలు తీయవచ్చు. డన్‌లప్ టైర్ విశిష్టమైన ప్రత్యేక పద్ధతిలో తయారు చేయబడినందున ఎంత దూరం ప్రయాణంచేసినా అవి వేడెక్కవు. అందుచేత మధ్యలో ఆగి కాలాన్ని వ్యర్థపరచవలసిన అవసరం వుండదు. అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ ఎక్కువపొడు డ్రైవర్‌లు చేయడానికి అనుకూలమైనది కూడా.

డన్‌లప్ హైవే

దట్టదేనాత, నడిచినంతసేపు వేడెక్కకుండా వుండేది

DGC-47 TEL

'నా అధికారాలను విడనాడను'

జ్యోతిబాసుకు అజయ్‌ముఖర్జీ స్పష్టీకరణ

కలకత్తా, ఫిబ్రవరి 10:

తాను ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు తమకు రాజ్యాంగం ప్రకారం గల అజ్ఞాయిషీ అధికారాలను చెలాయిస్తూనే ఉండగలమని బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసుకు ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ స్పష్టంచేశారు.

శ్రీ జ్యోతిబాసుకు శ్రీ ముఖర్జీ మొన్న వ్రాసిన లేఖను నిన్న పత్రికలకు విడుదలచేశారు. ఈ లేఖలో శ్రీ అజయ్ ముఖర్జీ ఇలా పేర్కొన్నారు :

'ఈ విషయమై మీతో ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించడం నాకు యిష్టం లేదని క్రిందటిసారి మీకు నేను వ్రాసిన లేఖలో తెలిపాను. ఫిబ్రవరి 3 వ తేదీన మీరు వ్రాసిన లేఖలో కూడా యిదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాని మీరు వ్రాసిన ఒక విషయానికి ఒకే ఒక వాక్యంలో వివరణ ఇవ్వదలిచాను. మీరు వ్రాసినదానితో నిమిత్తం లేకుండా, ముఖ్యమంత్రిగా నేను ఉన్నంతకాలం రాజ్యాంగ ప్రకారం మంత్రిమండలి అధ్యక్షునిగా నాకు గల ఆజ్ఞాయిషీ అధికారాలను ప్రజాహితకర దృష్ట్యా నాకు అవసరమని తోచినప్పుడు చెలాయిస్తాను.

ఈనెల 3వ తేదీన ముఖ్యమంత్రికి శ్రీ జ్యోతిబాసు వ్రాసిన లేఖలో రాజ్యాంగాన్ని శ్రీ అజయ్ ముఖర్జీ తప్పుగా అర్థం చేసికొన్నారనీ, తక్కిన మంత్రులకన్నా ముఖ్యమంత్రి గొప్పవాడని రాజ్యాంగంలో ఎక్కడా లేదనీ, ఇతర మంత్రుల వ్యవహారాలలో ముఖ్యమంత్రికి జోక్యం చేసికొనే అధికారం లేదని పేర్కొన్నారు.

జ్యోతిబాసుకు వాణిజ్య శాఖామంత్రి హెచ్చరిక

ఇతర శాఖల వ్యవహారాలలో జోక్యం చేసికొని కాలాన్ని వృథాచేసికోకుండా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని చూడవలసిందని శ్రీ జ్యోతిబాసును వాణిజ్య, పారిశ్రామిక శాఖల మంత్రి శ్రీ సుశీల్ కుమార్ ధారా కోరారు.

శ్రీ జ్యోతిబాసుకు శ్రీ ధారా నిన్న ఒక లేఖ వ్రాశారు. వాణిజ్య పారిశ్రామిక శాఖలో ప్రత్యేకోద్యోగి నియామకాన్ని ప్రశ్నిస్తూ ముఖ్యమంత్రికి శ్రీ జ్యోతిబాసు వ్రాసిన లేఖను శ్రీ ధారా ప్రస్తావించి ఇలా పేర్కొన్నారు : "సెలక్షన్ కమిటీ ఎన్నిక చేసిన వ్యక్తికి విజ్ఞానము, అనుభవము లేదని మీరెలా భావిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. ఈ రంగంలో మీరు నిపుణులని మీరు అనుకుంటున్నారని నేను భావించడంలేదు.

"రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రికి అధికారం ఉన్నప్పటికీ, మీ శాఖలో జోక్యం చేసికోరాదని మీరు ముఖ్యమంత్రిని బెదిరిస్తూ, వాణిజ్య, పారిశ్రామికశాఖ వ్యవహారంలో మీరు ఎలా జోక్యం చేసికొంటున్నారో అర్థం కావడం లేదు.

ఉంపుడుగత్తె హత్యకు యావజ్జీవ కారాగార శిక్ష

విజయవాడ, ఫిబ్రవరి10: తన ఉంపుడుగత్తెను అసూయతో అక్కడ హత్య చేసిన కేరళ రాష్ట్ర నివాసికి కృష్ణాజిల్లా సెషన్సుజడ్జి శ్రీ పి. ఎస్. అనంత్ యావజ్జీవకారాగారశిక్ష విధించారు. ది 5.8.1969 న ఉదయం 8.30 గంటలకు యిక్కడ ఒక టీ సాల్‌లో పని చేస్తున్న పి. వి. రాజగోపాల మీనన్ తన ఉంపుడుగత్తె గంధం సూరక్యమ్మాళిని అత్యంత చెవేశారు.

విజయవాడ పట్టణ పోలీసు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు డి. వి. నరసింహమూర్తి, పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ పి. సీతానారాయణ, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. అప్పలరాజుగారల సహాయంతో యీ నేరాన్ని దర్యాప్తు చేశారు.

కలకత్తా క్రికెట్ టెస్ట్ సంఘటన :

పోలీసు అధికారుల ప్రమత్తత కారణం

— అధికార నివేదికలో వెలడి

కలకత్తా, ఫిబ్రవరి 10: భారత్ వెస్టిండీస్‌ల మధ్య ఇటీవల ఇక్కడ క్రికెట్ టెస్టు జరిగినప్పుడు అల్లర్లు సంభవించడానికి, పరిస్థితిని ముందుగా అంచనా వేసుకోనడంలోను, సకాలంలో చర్యలు తీసుకొనడంలోను పోలీసు అధికారులు విఫలమవడమే ప్రధాన కారణమని ఏకసభ్య దర్యాప్తు సంఘం తెలియజేసింది.

ఈ సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

కలకత్తా ఈడెన్ గార్డెన్‌లో క్రికెట్ టెస్టు సందర్భంగా అల్లర్లు జరిగినప్పుడు ఆరుగురు వ్యక్తులు మరణించారు.

ఈ సంఘటనలపై దర్యాప్తు జరుపడానికి పశ్చిమ బెంగాల్ రెవెన్యూ బోర్డు వైస్ ఛైర్మన్‌గా శ్రీ కె. సేన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

శ్రీ సేన్ ఫిబ్రవరి ఏడవతేదీన తన నివేదికను సమర్పించారు.

ఈడెన్ గార్డెన్‌వద్ద అల్లర్లు, తొక్కిడి జరగడానికి ఈయన ఆరు కారణాలు తెలిపారు. 1. క్రికెట్ టెస్టులపట్ల ప్రజలలో హెచ్చు ఆసక్తి వుండడం. 2. ప్రేక్షకుల సంఖ్యకు టిక్కెట్ల సంఖ్యకు మధ్య తీవ్ర వ్యత్యాసం. 3. వాస్తవ లోపాలు ఆటకు ఉపక్రమించేటప్పటికి టిక్కెట్ల కోసం జనం ఎగబడటం. 4. టిక్కెట్లు పరిమితంగా వున్నప్పటికి జనం గుంపులుగా ముందుకు తోసుకు రావడం. 5. ముందున్న జనం క్రమశిక్షణ లేకుండా వ్యవహరించడం. 6. ఈడెన్‌గార్డెన్ వద్ద తగు ఏర్పాట్లు చేయడంలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్, కలకత్తా పోలీసు అధికారులు విఫలం కావడం.

ఇలాంటి దర్శనలు తిరిగి సంభవించకుండా వుండడానికి కలకత్తాలో మరింత పెద్ద స్టేడియంను నిర్మించాలని ఈ నివేదికలో సూచించారు. పెద్ద స్టేడియం నిర్మించబడేవరకు అంతరాతీయ క్రికెట్ టెస్టులను ఇక్కడ నిర్వహించరాదు.

ఈడెన్ గార్డెన్‌వద్ద తొక్కిడినిబట్టే ఆరు సురక్ష వ్యక్తులు మరణించారని, పోలీసుల లాఠీ దెబ్బల వల్ల మరణాలు సంభవించలేదని శ్రీ సేన్ తన నివేదికలో పేర్కొన్నారు.

ఈడెన్ గార్డెన్ సంఘటన గత డిసెంబరు 16 వ తేదీన జరిగింది.

ఈ ఏడాది యితర రాష్ట్రాలకు 3.5 లక్షల టన్నుల బియ్యం

ఎగుమతికి రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత : సివిల్ సప్లయిస్ కమిషనర్ ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 10 : ఈ సంవత్సరం యీ రాష్ట్రం నుండి యితర రాష్ట్రాలకు 3 లక్షల 50 వేల టన్నుల బియ్యం ఎగుమతి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై విధింపబడిందని సివిల్ సప్లయిస్ శాఖ కమిషనర్ శ్రీ ఆర్. విటల్‌రావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

కలెక్టర్ల సమావేశం

రాష్ట్రంలో ఏక మండలంనుండి మరో మండలానికి బియ్యం ఎగుమతికి అయ్యే వివిధ పాలనా సర్‌చార్జీని రద్దుచేయమని మిల్లర్లు కోరిన కోరికకు రాష్ట్ర సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ విటల్‌రావు ఆమోదించారు.

నిన్న మధ్యాహ్నం యిక్కడ కెనాల్ అతిథి గృహంలో డెల్టా జిల్లాల కలెక్టర్ల సమావేశం అయిన తరువాత శ్రీ విటల్‌రావు పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ పై వివరాన్ని ప్రకటించారు.

ఈ సమావేశానికి 7 జిల్లాల కలెక్టర్లు శ్రీయుతులు జి. ఎస్. యుగంధర్ శ్రీకాకుళం, పి. ఎల్. శివరామన్ విశాఖపట్టణం, ఎల్. మాలకొండయ్య, తూర్పు గోదావరి, కె. సుబ్రహ్మణ్యం పశ్చిమ గోదావరి, పి. శ్రీనివాసశాస్త్రి, కృష్ణా, ఎం. వెంకటరత్నం గుంటూరు, వీరరాఘవన్ నెల్లూరు, పాల్గొన్నారు.

సివిల్ సప్లయిస్ శాఖ కమిషనర్ శ్రీ ఆర్. విటల్‌రావుతో పాటు సివిల్ సప్లయిస్ శాఖ డైరెక్టరు శ్రీ జి. హెచ్. అన్వారి, రేషనింగ్ డైరెక్టరు శ్రీ డి. కె. వెంటయ్య, ఆహార కార్పొరేషన్ రీజినల్ మేనేజరు బ్రిగేడియర్ సంబాద్‌గారలు, తూర్పు గోదావరి జిల్లా డి. ఆర్. వో. శ్రీ ఉమాపతి పాల్గొన్నారు.

ప్రస్తుత నిర్ణయం ప్రకారం రాష్ట్రం అంతా రెండు మండలాలుగా విభజింపబడిందని కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు కలిసి ఒక మండలం, రాష్ట్రంలోని మిగతా జిల్లాలన్నీ 2వ మండలంగా ఏర్పాటుచేయబడ్డాయివారు. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల మండలానికి బియ్యం మిల్లర్లు తలా 50 శాతం మిగతా జిల్లాల మండలానికి బియ్యం మిల్లర్లు తలా 25 శాతంగా నిర్ణయించబడిందని, ఆ తలా చెల్లించిన తరువాత ఆ మండలాలలో స్వేచ్ఛగా అమ్ముకోవచ్చునన్నారు.

ఒక మండలం నుండి మరొక మండలం లోకి ఎగుమతి చేయాలంటే కలెక్టర్ల అనుమతికి లోబడి మాత్రమే ఎగుమతి చేయటానికి అవకాశం ఉంటుని తెలియజేశారు.

మిల్లర్ల లెవీ ప్రకారం ఆహార కార్పొరేషన్ వారు మిల్లర్ల వద్దనుండి బియ్యం కేంద్ర ప్రభుత్వ అవసరాలకు కంత నిల్వ చేయటమే కాక యితర రాష్ట్రాలకు సరఫరా చేయగలరన్నారు.

కృష్ణా జిల్లాలో బియ్యం మిల్లర్లనుండి లెవీగా యీ సంవత్సరం 90 వేల టన్నుల బియ్యం సేకరించాలని నిర్ణయించబడినట్లు అయితే అంత సేకరించటానికి ఏ మాత్రం అవకాశం లేదని మిల్లర్లు భావిస్తున్నట్లు చెప్పబడుతుంది.

మిల్లర్లతో సమావేశం

కలెక్టర్ల సమావేశం అయిన తరువాత సివిల్ సప్లయిస్ అధికారులు కృష్ణా, గుంటూరు, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల బియ్యం మిల్లర్లతో సంప్రదింపులు జరిపారు. కృష్ణా, గుంటూరు పశ్చిమ గోదావరి జిల్లాల బియ్యం మిల్లర్లు విడివిడిగా వెవేరు రాండములు సమర్పించారు.

రాష్ట్రాన్ని రెండు మండలాలుగా విభజించటం, ఒక మండలంలో మిల్లర్ల లెవీ 50 శాతంగాను, రెండవ మండలంలో 25 శాతంగాను నిర్ణయించటం అన్యాయం అని నిష్కర్షగా చూపినట్లు ఆయుతుందనిస్పష్టం చేశారు.

కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల మిల్లర్లు లెవీ 40 శాతానికి తగ్గించవలసిందిగా కోరారు. ఈ సంవత్సరం తుఫాను వచ్చిన కారణంగా ధాన్యం బాగా దెబ్బతినిందని అందువల్ల ఆహార కార్పొరేషన్‌వారి ప్రమాణాల ప్రకారంమామూలు పంటలో 50 శాతం కూడా నాణ్యమైన బియ్యం తయారు కావు. అని స్పష్టం చేశారు. ఈ ప్రమాణాలను మరి కొంత సడలించటం అవసరమని తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

కృష్ణాజిల్లా మిల్లర్లు మెమొరాండంలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజల విని యోగం కోసం 10 శాతం కేటాయించాలని దాన్ని రెండు నెలలలోపుగా సరఫరా చేయాలని అలా సరఫరా కాని పక్షంలో ఆ మండలం దాటి ఎగుమతి చేసుకొనటానికి అవకాశం యివ్వాలని కోరారు.

మిగతా 50 శాతం కూడా యీ రాష్ట్రములో వినియోగానికి అవకాశం వుండదు కాబట్టి యితర రాష్ట్రాలకు ఎగుమతికి అవకాశం యివ్వాలని కోరారు.

1970 సంవత్సరంలో నిర్ణయించబడ్డ ప్రమాణాలు నీళ్లలో తడిసి పోయిన ధాన్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయించబడలేదు. యీ రెండు జిల్లాలలో ఎక్కువగా పండించే అక్కుళ్ల ధాన్యాన్ని రైతులు మిల్లర్లు కూడా ఒకే రకంగా సూచిస్తారని కాని ఆహార కార్పొరేషన్ వారు దాన్ని రెండు రకాలుగా విభజించి అ రెండు రకాలుగా బియ్యాన్ని చెల్లించటం కష్ట సాధ్యమని తెలియజేశారు. ఆహార కార్పొరేషన్ వారి ప్రమాణాలు యింకా సడలించబడాలని కోరారు.

ఈ చర్చలలో రంగు పోవటం నూకలు కార్చి రవటం మొదలైన సమస్యలను గురించి చేయటంలో రాజేంద్రనగర్‌లోని ఆంధ్రా విశ్వవిద్యాలయ పరిశోధన శాల పరిశోధకులు పరిశోధన శాల పరిశోధకులు ప్రదర్శించారు.

మంగళగిరి వస్త్ర వ్యాపారుల సంఘం

మంగళగిరి, ఫిబ్రవరి 10. మంగళగిరి వస్త్ర వ్యాపారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు శ్రీ అందె బిక్షం అధ్యక్షతన జరిగిన సమావేశంలో జరిగాయి.

శ్రీ పింజమూరి హనుమయ్య అధ్యక్షులు, శ్రీ నేరెళ్ళ సర్వేశ్వరరావు కార్యదర్శి, శ్రీ పసనూరి చంద్రశేఖరరావు కోశాధికారి, శ్రీయుతులు నేరెళ్ల చినరాఘవయ్య, ఎం. ఎ. అల్లాం సాహెబ్, తొండెపు నాగేశ్వరరావు, సయ్యద్ హుస్సేన్, దామెర్ల చినశంకరరావు, మట్టపల్లి నాగేశ్వరరావులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

గ్రామీణ ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం

హైదరాబాద్ జిల్లాలో 1106 బావుల త్రవ్వకం: కలెక్టర్ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: గ్రామీణ మంచినీటి సరఫరా పథకం క్రింద హైదరాబాద్ జిల్లాలో 1106 మంచినీటి బావులు తవ్వడం జరిగిందని ఇటీవల జరిగిన వరి పత్ పనుల సంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ సర్దింగ్ రాజా చెప్పారు. ఈ పనులకు ఈ సంవత్సరం ఆయిదులక్షల రూపాయలు విడుదలచేశారు. మంచినీటి సౌకర్యం కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తూ 28 పనులు పూర్తి అయినాయని కలెక్టరు చెప్పారు. కేటాయించిన రు. 40.09 లక్షలలోను బ్లాకులకు రు. 11.94 లక్షలు వంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ పనుల నిర్వహణకోసం ప్రత్యేకించి ఒక అసిస్టెంటు ఇంజనీరు ఉన్నారు.

రోడ్లకు సంబంధించి తెలంగాణా ప్రాంతీయ సంఘం నిధులకింద 61 పనులు చేయనారు. ఈ జిల్లాకు ప్రభుత్వం రు. 20 లక్షలు యిచ్చింది. వెనుకటి జిల్లాబోర్డు గ్రాంటుల కింద 110 రోడ్డు పనులు ప్రారంభించారు. అవి సాగుతున్నాయి. పూర్తి కాకుండా మిగిలిన 177 మైనర్ ఇరిగేషన్ పనులు కూడా సాగుతున్నాయి.

ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి పథకం కింద జిల్లాలో 40 రోడ్డు పనుల నిర్వహణకు రు. 17.66 లక్షలు సంఘం వారు మంజూరు చేశారు.

పనులు సకాలంలో పూర్తి కావించవలసిందిగా పరిషత్ అధ్యక్షులు శ్రీ బోజారెడ్డి కోరారు.

రాజవొమ్మంగి ప్రాంతం గిరిజన రైతులకు సహాయం

పెద్దాపురం, ఫిబ్రవరి 9. తూర్పు గోదావరి జిల్లాకలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య, ఇటీవల రాజవొమ్మంగి ఏజన్సీ పంచాయతీ సమితిని సందర్శించి, తుఫాను బాధితులైన గిరిజన రైతులకు, రు. 50,000లు అప్పుగాను, వ్యవసాయ పనిముట్లకు, రు. 12,000లు ఉచితంగాను ఇప్పించవలసిందిగా ప్రకటించారు.

ఇదే సందర్భంలో హాస్టల్సులో ఉంటూ చదువుకుంటున్న గిరిజన బాల బాలికలకు తిరిగి భోజన వసతి సౌకర్యాలను కలుగచేయ మన్నట్టు ఆయన తెలియజేశారు.

కుంటి, గ్రుడ్డి, వృద్ధులైన గిరిజనులకు 20 రగ్గులను కలెక్టర్ పంపి పెట్టారు.

ఈ మూడు నెలల కాలంలో రాజవొమ్మంగి సమితి ప్రాంతంలోని గిరిజనులకు కుటుంబానికి ఇదేసి ఎకరాల చొప్పున 1200 ఎకరాల బంజరు భూమిని వ్యవసాయం చేసుకొనే నిమిత్తం ఉచితంగా పంపిణీ చేయటంలో కలెక్టరు తెలిపారు.

యల్లవరం నియోజక వర్గం శాసన సభ్యులు శ్రీ పోడి పల్లికార్జున, రాజవొమ్మంగి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పీడిపల్లి అప్పారావు గిరిజనుల తరపున కలెక్టరుకు వినతి పత్రాలు సమర్పిస్తూ అన్ని రంగాలలో వెనుకబడిన గిరిజనుల సముద్ధరణకు ప్రభుత్వంనుండి లభించిన సహాయం సకాలంలో అందేటట్టు చూడవలసిందని కోరారు.

సమితి ప్రాంతంలో వ్యవసాయానికి అనువైన నీటివనరులు గల ప్రదేశాలను కలెక్టరుకు చూపించి, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణావశ్యకతను వారు వివరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎల్ మాలకొండయ్య పర్యటనలో అసిస్టెంట్ కలెక్టరు శ్రీ సర్దజీత్‌సింగ్, పెద్దాపురం డివిజనల్ కలెక్టరు శ్రీ తోపగుంట వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార శాఖాధికారి శ్రీ భమిడిపాటి జగన్నాథరావు ప్రభృతులు పాల్గొన్నారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ. 7.00 మ. 1.50, సా. 7.00 ఆంగ్లంలో వార్తలు ఉ. 6.40, 8.15 మ. 1.30, సా. 6. రా. 9.00 10.30

గురువారం, ఫిబ్రవరి 12

హైదరాబాదు—ఎ

405.4 మీ

ఉ. 6.25 సుప్రభాతం 6.30 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.45 ఎస్. లంజని 8.30 విజయవాడ వికి

మ. 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 ఎస్. లంజని 1.40 చిత్రసీమ

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామజ్యోతి 7.15 పురాణ కాలక్షేపం 7.30 లలిత సంగీతం 8.00 మీరు కోరిన పాటలు 8.30 పరిషదు పత్రం 8.45 జానపద గేయాలు 8.45 అఖిలభారత రూపక కార్యక్రమం 10.0 నీరి నాగభూషణం వయోలిన్ 10.35 జనగణ మన

హైదరాబాద్—బి

కడప 333.3 మీ

విశాఖపట్టణం 322.6 మీ

సా. 5.55 సుండి రా. 10.35 వరకు

217.4 మీ

ఉ. 6.30 సుప్రభాతం 6.45 సుగంధ సంగీత్ 7.00 జి. ఎస్. డామింగో వయోలిన్ మ. 2.00 శంకరరావు బీజాపూర్‌కర్ వేణువు 2.20 వేణువు 2.50 సుగంధ సంగీత్ రా. 8.00 శంకరరావు బీజాపూర్‌కర్ వేణువు 8.25 జె. ఎస్. డామింగో వయోలిన్ 9.00 చిత్రపటానికి 10.00 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 సుప్రభాతం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిసుధ 7.15 సంగీత శిక్షణ 7.30 సుబ్బరాయ సంగీత్ 8.30 గుంటుపల్లి విఠల్‌దాస్ నాదస్వరం

మ. 11.45 అంగ్లపాఠం 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 జి. వి. రావు కుమారి 1.40 పిచికంటలు

సా. 5.30 గుంటుపల్లి విఠల్‌దాస్ నాదస్వరం 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 బాలవిహార్ 6.30 చిత్రతరంగిణి 7.15 పంటసీమలు 7.45 లలిత సంగీతం 8.25 నాదసుధ 9.15 లలిత సంగీతం 9.30 అఖిలభారత రూపక కార్యక్రమం 10.00 జి. వి. రావు కుమారి 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

416.7 మీ

ఉ. 6.00 సుప్రభాతం 6.45 సంగీతామృతం 7.30 కె. ఎస్. వి. సుబ్రహ్మణ్యయ్య 8.45 వీణమంజరి 9.15 ఆర్. సుబ్బయ్య నాత్రం

మ. 11.55 హనిల సెంబుగర్ 12.00 జానపదగేయాలు 12.15 వాద్య సంగీతం 1.00 ఆర్. సుబ్బయ్య నాత్రం 1.30 చిత్రగానం 1.40 వాద్య సంగీతం

సా. 5.33 సంగీతపాఠము 6.15 కార్యక్రమ వివరణ 6.45 చిత్రగానం 8.00 ఎస్. జయలక్ష్మి 9.15 వాణి సంగీతం 9.25 [illegible] 9.30 లలితగాన [illegible] 10.00 చిత్రగానం 11.00 [illegible]

ఈ వారం విశేషాలు



రామయ్య పీట వసరిగల నాలుగెకరాల పొలం కొన్నాడు. కొన్న పొలం పీట దైనా బంగారం పండిందాడు. రామయ్య గ్రోమోరే వాడతాడు.

ఎందుకో తెలుసా?

ఏటేటా పైర్లు పండిరపడం వలన భూమిలో తరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయకపోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే పత్రజని, అంతా నీటిలో కరిగే భాస్వరామ్లం, సమానంగా ఎక్కువగా కరిగి వుండటంచే పైర్లకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెఱకు, జొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాడి ఎక్కువ పండించండి.

గ్రోమోర్ ఎరువులు గుళ్ల గుళ్లగా వుండం వల్ల, చల్లడానికి, మొక్కలకు వేయడానికి, గాలుతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే వ్రతి రూపాయి ఖర్చుకు కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది. ఇకనుంచి ఎరువు అని అడక్కండి. గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ యన్. పి. కె. 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0

కోరమాండల్ ఫెర్టిలైజర్స్

వెల వెలా పోయిన భూదేవిని
గ్రోమోర్‌తో
కళ కళా పండించు



చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం
చేకూర్చుటలో పెట్టింది పేరు— గ్రోమోర్

AIYARS-CF-32 Tel

Printed and Published for Nages wara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor S. Samanu Prasad. Phone: Vijayawada 5667 & 5236